

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

ప్రచారానికి నేటితో తెర..

- రాత్రి నుండే తాయిలాలు షురూ..
- ప్రారంభమైన నగదు పంపిణీ !

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

శాసనసభ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రంతో తెరపడనుంది. ఈ క్రమంలో సోమవారం



సాయంత్రం నుండే ప్రధాన రాజకీయ పార్టీలు నగదు పంపిణీ ప్రారంభించడం గమనార్హం. అధికార బిఆర్ఎస్ తన అభ్యర్థులను రెండు నెలల ముందే ప్రకటించడంతో ఒక దఫా తాయిలాలను అన్ని పార్టీల అభ్యర్థుల కంటే ముందు పంపిణీ చేశారు. ఇంటికో టిఫిన్ బాక్సు తదితర వస్తువులను బీఆర్ఎస్ నేతలు

▸ మిగతా2లో...

పాలకుర్తిని అభివృద్ధి చేశాను ఆశీర్వదించండి

- 60 వేల ఓట్లతో భారీ మెజారిటీ ఖాయం
- పాలకుర్తి నియోజకవర్గ

బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

పాలకుర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివద్ధి చేశానని నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి 60వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని సోమవారం, జన్మస్థాన్ పురం, మడిపల్లి సోమరపుకుంట తండా ఫతేపురం, చర్లపాలెం గోపాలగిరి చీకటపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భం



గా ఆయన మాట్లాడుతూ... వలస పక్షులు ఎప్పుడైనా ఎక్కడైనా కొన్ని రోజులే ఉంటాయని, మళ్లీ తిరిగి అవి వాటి సొంత గుటికే చేరుకుంటాయని, అలాంటి వారే ఇప్పుడున్న కాంగ్రెస్ అభ్యర్థి అన్నారు. నియోజకవర్గ

▸ మిగతా2లో...

సబ్బండ వర్గాల సమస్యల పరిష్కారం కాంగ్రెస్‌కే సాధ్యం

- అధికారంలోకి వచ్చిన వెంటనే 6గ్యారెంటీలు అమలు
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

సబ్బండ వర్గాల సంక్షేమంతో పాటు సమస్యల పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీని



అధికారంలోకి తీసుకురావడానికి

▸ మిగతా2లో...



పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు

ఏర్పాట్లు పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి
- అభయ్ నందన్ అంభస్తా
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల పరిశీలకులు
- ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి : కలెక్టర్

▸ 8లో...





కాంగ్రెస్ అధికారంలోకి రాగానే..

- డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు, భూములు సేకరణ
- ముంపు ప్రాంతాల్లో కరకట్టలు
- నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు
- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు పేదోడికి వారంటీలు
- మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తాడిచెర్ల ఓసీపీకి డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు, భూములు సేకరించి, ముంపు ప్రాంతాల్లో కరకట్టలు కట్టిస్తామని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, వ్యవసాయానికి 24 గంటల కరెంట్, మంథని నియోజకవర్గంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్

▸ మిగతా2లో...

బీఆర్ఎస్ అవినీతి అంతం కావాలంటే

కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి

- భూమిని సాగు చేసుకునే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తాం
- రూ.2లక్షల రైతు రుణమాఫి చేస్తాం..
- రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తాం
- కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

నవతెలంగాణ - ములుగు

బీఆర్ఎస్ అవినీతి అంతం కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, భూమిని సాగు చేసుకునే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. సోమవారం ములుగు మండలం జకారం, బండారుపల్లి, జీవింతారావుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఏఐసీసీ జాతీయ నేత, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దనసరి సీతక్క హాజరై మాట్లాడారు. రైతులకు ఎకరానికి ప్రతి ఏటా 15000 రూపాయలు,



రైతు కూలీలకు 12000 రూపాయలు అందిస్తామని, రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అటవీ హక్కుల చట్టం తెచ్చి అందరికీ పట్టాలు అందించారని, బీఆర్ఎస్ మాత్రం అటవీ అధికారులను ఉసిగొల్పి ఉన్న భూములను లాక్కునే ప్రయత్నం చేసిందని అన్నారు. పోడు భూముల తరుపున తాను అసెంబ్లీలో గళం వినిపించానని అన్నారు. పోడు భూముల రైతులందరికీ పట్టాలు అందించేలా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్

▸ మిగతా2లో...



▸ మెయిన్‌లో...

నాగజ్యోతిని గెలిపిస్తేనే ములుగు

జిల్లాకు బంగారు భవిష్యత్తు

- బీఆర్ఎస్ గెలిస్తేనే పథకాల అమలు.. లేదంటే నెరవేరవు
- ఏటూరునాగారం రోడ్ షోలో మంత్రి కేటీఆర్



▸ మెయిన్‌లో...

హరీష్‌రావు ఆగడాల వల్లే

రైతుబంధు ఆగింది..

- డోర్నకల్ ప్రచార సభలో టీపీసీసీ చీఫ్ ఏ రేవంత్‌రెడ్డి



▸ మెయిన్‌లో...

తెలంగాణలో అన్ని స్కాములపై

విచారణ...

- అది బీజేపీకే సాధ్యం : ప్రధాని మోడీ

అనుదినం... జనస్వరం

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం నవంబర్ 28, 2023 www.navatelangana.com

కారం పుల్లయ్య గెలుపుకు మేము సైతం...



నవతెలంగాణ-వెంకటాపురం

మాకు ఓటు హక్కు లేకుంటే ఏం ..!ప్రజల పక్షాన నిరంతరం వారి సమస్యల పరిష్కారానికై పోరాడే భద్రాచలం నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపును కాంక్షిస్తూ సోమవారం మండల పరిధిలోని నూగూరు కాలనీలో చిన్నారులు ఇంటింటి ప్రచారం చేసిన తీరు ఓటర్లను ఆలోచింప జేసింది. కమీషన్ల భూర్జువా పార్టీల కన్న గిరిజన, గిరిజనేతర సమస్యలకై, గూడు, గుడ్డ, తునికాకు బోనస్, రైతు సమస్యలు ఏసమస్య వచ్చిన తమ సమస్యలుగా భావించి వాటి పరిష్కారానికి తమ వెంట వచ్చే సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యకు ఓటు వేసి ఆదరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రచారానికి నేటితో తెర..

పంపిణీ చేశారు. సోమవారం సాయంత్రం నుండి గ్రేటర్ వరంగల్ నగరంలోని నియోజకవర్గాల్లో నగదు పంపిణీ ప్రారంభించడం విశేషం. గత ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్‌కు పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది సహకరించారన్న ప్రచారం బలంగా జరిగింది. విపక్షాల అభ్యర్థుల నగదు పంపిణీని అడ్డుకుంటూ, అధికార పక్షం నగదు పంపిణీ చేసుకునేలా వెసులుబాటునిచ్చిందని పోలీసు శాఖపై తీవ్రమైన ఆరోపణలున్నాయి. ఈసారి సైతం ఇదే విధంగా పోలీసు శాఖ వ్యవహరిస్తుందా ? లేదా ? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఓటుకు రూ.1000 నుండి రూ.2000 వరకు నగరం పరిధిలో పంపిణీ చేయనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పలు ప్రాంతాల్లో నగదు పంపిణీ రూ.3 వేలకుపైగా చేరే అవకాశాలున్నట్లు సమాచారం. పాలకుర్తి, జనగామ, పరకాల, భూపాలపల్లి, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల్లో భారీగా నగదు పంపిణీ జరుగుతుందన్న ప్రచారం వుంది. మంగళవారం సాయంత్రం నాటికి ప్రచారం ముగియనుండడంతో ఇప్పటికే ఉమ్మడి వరంగల్‌లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారం ముగించారు. మంగళవారం వరంగల్ నగరానికి సీఎం కేసీఆర్ ప్రచారానికి రానున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంగళవారం సాయంత్రానికి ఎన్నికల ప్రచారానికి తెర పడనుంది. జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాలా నియోజకవర్గాల్లో ద్విముఖ పోటీ నెలకొంది. అధికార బిఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్‌లకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత, ఎమ్మెల్యేలపై, నాయకత్వంపై అధికార పక్షంలో తీవ్ర అసంతృప్తి వుందనే ప్రచారం జరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యులు తీవ్ర అసంతృప్తితో వున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. 15 ఏండ్ల ఉద్యమకాలం, 10 ఏండ్లపాటు ప్రభుత్వం వున్న మన బతుకులు ఏమి మారాయి ? అని సగటు పార్టీ కార్యకర్తలు ఆత్మరక్షణలో పడ్డట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యేలు, నేతలు బాగుపడ్డారే తప్ప కార్యకర్తలుగా మాకు వచ్చిందేమిటీ ? అని ఆత్మవిమర్శ చేసుకుంటుండడం బీఆర్ఎస్ అభ్యర్థులకు ఇబ్బందికరంగా పరిణమించింది. కాంగ్రెస్ పార్టీలో సవాలక్ష సమస్యలున్నా, అధికార బీఆర్ఎస్‌లోనూ ఎమ్మెల్యేల పట్ల వున్న అసంతృప్తి, అసమ్మతి ఆ పార్టీ గెలుపోటములను తీవ్రంగా ప్రభావితం చేయనుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థితో తిరిగే నేతల వల్లనే ఆ పార్టీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పార్టీలో చర్చ సాగుతుంది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆ నియోజకవర్గంలోని కీలక నేతలను కలుపుకుపోవడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'జంగా' రంగంలో వుండడం వల్ల బిఆర్ఎస్ గెలుపు సులభమని భావించిన ఆపార్టీ నేతలు 'జంగా' పోటీ నుండి వైదొలగడంతో ఆత్మరక్షణలో పడ్డారు. కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలను కోవర్టులుగా మార్చుకునే ప్రయత్నం చేసినా, ఇదే ఎత్తుగడను కాంగ్రెస్ పార్టీ సైతం బిఆర్ఎస్‌పై ప్రయోగించినట్లు తెలుస్తుంది. దీంతో రెండు పార్టీల్లోనూ కోవర్టులుండడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు.

ప్రచారంలో హేమా హేమీల్స్..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన హేమాహెమిల్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ప్రధాని నరేంద్రమోదీ మహబూబాబాద్‌లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. హెూంమంత్రి అమిత్ షా వరంగల్, ములుగులో ప్రచార సభల్లో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్ తదితర నియోజకవర్గాల్లో పర్యటించారు. ఏఐసిసి నేత రాహుల్ గాంధీ ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాలతో పాటు, ప్రియాంకగాంధీ పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొని ప్రసంగించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాలకుర్తి, ములుగు, పరకాల, స్టేషన్ ఘన్‌పూర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు సైతం వివిధ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ తరుపున సినీనటి విజయశాంతి నగరంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ తరుపున కర్నాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, ఆ రాష్ట్ర మంత్రి దీపక్ గుండురావు, తీన్మార్ మల్లన్నలు నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి తరుపున వివిధ రాష్ట్రాలకు చెందిన మంత్రులు సైతం నియోజకవర్గంలో పర్యటించి వెళ్లారు. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియనుండడంతో స్థానికేతర నేతలు తిరుగుపయనం కానున్నారు.

నగదు పంపిణీ షురూ..

వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో సోమవారం సాయంత్రం నుండే నగదు పంపిణీ షురూ అయ్యింది. రెండు నెలల క్రితం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలోనే టిఫిన్ బాక్సులను ఆ పార్టీ ఇంటింటికీ పంపిణీ చేశారు. తాజాగా మంగళవారంతో ప్రచారం ముగియనుండడంతో ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు నగదు, మద్యం బాటిళ్లను సేకరించి సిద్ధం చేసి పెట్టారు. ఓటుకు రూ.1000 చొప్పున ఒక రాజకీయ పార్టీ సోమవారం సాయంత్రం నుండే పంపిణీ చేయడం మొదలు పెట్టారు. అధికార బిఆర్ఎస్ ఓటుకు కొన్ని ప్రాంతాల్లో రూ.1000, మరికొన్ని ప్రాంతాల్లో రూ.2 వేలు పంపిణీ చేయనున్నట్లు ప్రచారం జరుగుతుంది. గ్రేటర్ వరంగల్ పరిధిలో కొంత అర్బన్ ప్రాంతం కలిగిన నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఓటుకు రూ.3 వేలు ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా మంగళవారం రాత్రి నుండి నగదు పంపిణీ అవుతుందనుకున్న నగదును సోమవారం సాయంత్రం నుండే పంపిణీ చేస్తుండడం గమనార్హం.

పాలకుర్తిని అభివృద్ధి చేశాను ఆశీర్వదించండి

అభ్యర్థికి మంత్రి పదవి అంటే అది మీకు ఇచ్చిన గౌరవమే.. అలాంటి తనకు మళ్ళీ భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు. పాలకుర్తి నియోజక వర్గానికి గత ఐదేళ్లలో తాగు,సాగునీరు, మన చారిత్రాత్మక దేవాలయాల అభివృద్ధితోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పను లు ఎన్నో చేపట్టామని అన్నారు. 60 ఏళ్ళ పాలించిన కాంగ్రెస్ గవర్నమెంట్‌లో కరెంటు సరిగా ఉండేది కాదని, నాణ్యమైన రోడ్లు లేవని, కనీసం తాగడానికి మంచినీటి కుళాయి కనెక్షన్ కూడా ఇవ్వలేకపోయారని అన్నారు. బీఆర్ఎస్ వచ్చిన 9 ఏండ్లలోనే 24 గంటలు కరెంటు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్ళు, పంట పొలాలకు సరిపడా నీరందించే అనేక చెక్ డ్యామ్ లు, భారీ నీటి ప్రాజెక్టులు ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. ఇప్పుడు తనపై పోటీ చేసే కాంగ్రెస్ ఎమ్మె ల్యే అభ్యర్థిని వలస పక్షుల లాంటివారని, బ్రోకర్ లాంటి వా రిని పెట్టి అబద్ధపు ప్రచారం చేయిస్తున్నారని మండిప డ్డారు. 40 ఏళ్ల నుంచి తనను చూస్తున్నారని ఎవరికి ఓటు వేయాలో మీరే తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సీతారాములు, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్, కిషోర్ రెడ్డి, ప్రజా ప్రతినిధుల్చు స్థానిక మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సమస్యల పరిష్కారం కాంగ్రెస్‌కే సాధ్యం

ప్రతి ఒక్కరూ శ్రమించాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో యశస్విని రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని అయ్యగారుపల్లి, రాఘవపురం, గూడూరు, కిష్టాపురం తండా, బమ్మెర, పెద్ద తండా (బి) గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామస్తులు యశస్విని రెడ్డికి డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, బతుకమ్మలు, బోనాలతో స్వాగతం పలికారు. ఆయా గ్రామ ప్రజలను ఉద్దేశించి యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని అన్నారు. పాలకుర్తి ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో సప్త సముద్రాలు దాటి అమెరికా నుండి పాలకుర్తికి వచ్చానని తెలిపారు. నమ్మిన కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని పాలకుర్తిలోనే ఉంటూ ప్రజాసేవలో ప్రజల మధ్య ఉంటానని భరోసా ఇచ్చారు. నీళ్ళు నిధులు నియామకాల కోసం 1200 మంది ఆత్మ బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందని, బందీ నుండి విముక్తి పొందే సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, డిసెంబర్ 3న జరిగే ఫలితాల్లో విజయభావుట ఎగురవేసి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోను అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు మార్పు కోరుచున్నారని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తిరుమలగిరి, గూడూరు, రాఘవాపురం, బమ్మెర సర్పంచులు బక్క పుల్లయ్య, జలగం నాగభూషణం, మంద కొమురయ్య, సోమ శ్రీనివాస్ లతోపాటు మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అవినీతి అంతం కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి

పార్టీ రాగానే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్లస్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకువచ్చి ప్రభుత్వ భూముల్ని దోచుకున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్లతో దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ కట్టినామని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్ నాణ్యత ప్రమాణాలు లోపించి మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్ట్ బీటలు వారడం కల్వకుంట్ల వారి అవినీతికి ప్రతీక అని అన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి మన తలాపున ఉన్న గోదావరి నీళ్లను తరలించడానికి కట్టిన ప్రాజెక్ట్ కూడా నాణ్యతతో కట్టకుండా లక్ష కోట్ల రూపాయలు దోచుకుపోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇస్తే కల్వకుంట్ల కుటుంబం దోచుకుని మోసం చేసిందని అన్నారు. మోస పూరిత వాగ్దానాలు చేసే నాయకుల్ని నమ్మవద్దని, తెలంగాణ స్వరాష్ట్ర కలను తీర్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలయ్యే పథకాలు ఆరు గ్యారంటీ పథకాలు వంద రోజుల్లోనే అమలు చేస్తామని హామీనిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఎస్సి, ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు కల్పిస్తాం అని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. బీఆర్ఎస్ పేదల కోసం సంక్షేమ పథకాలు ఇచ్చారా లేక పార్టీ కోసం ఇచ్చారో అర్థం కావట్లేదని అన్నారు. నియంత పాలనను అంతమొందించి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు లబ్ధిదారుల ఎంపికలో బీఆర్ఎస్ కార్యకర్తలను ఎంపిక చేసి పేదల అభివృద్ధికి అడ్డుపడ్డారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేసి సాగు చేసే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా : సీతక్క

గోవిందరావుపేట : నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలకు అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని మచ్చాపూర్ గ్రామం నుండి పస్రా గ్రామం వరకు మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీలో సీతక్క పాల్గొని మాట్లాడారు. కొందరు అధికార పార్టీ నేతలు నా మీద దుష్ప్రచారం చేస్తున్నారని, దమ్ముంటే నిరూపించాలని సవాల్ చేశారు. కర్లపల్లి, మేడారం, గోవిందరావుపేటలో భూములు గుంజుకున్న చరిత్ర బీఆర్ఎస్‌కే ఉందని అన్నారు. మచ్చాపూర్ గ్రామంలో భూదాన్ పట్టాలు అందిస్తామని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చల్వాయి గ్రామంలోని వడ్డెర కుల సంఘం నాయకులతో మాటాడారు. కుల సంఘ భవనం నిర్మిస్తామని, భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం అందిస్తామని, లేకపోతే భూమి కోల్పోయిన వారికి భూములు అందజేస్తామని హామీనిచ్చారు. పస్ర గ్రామంలోని పాతూరు గ్రామ ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ రాగానే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్లస్థలాలు అందించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే..

మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, ఇప్పలపల్లి, కొం డంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ మాయ మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దన్నారు. కాళేశ్వర ప్రాజెక్ట్ పేరిట లక్ష కోట్ల రూపాయలను దోచుకున్నారని, ఇటీవల కేంద్ర బృందం వచ్చి రిపోర్ట్ ఇచ్చారని అన్నారు. మేడిగడ్డ కూలిపోయో ప్రమాదం ఉందన్నారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టుపై ప్రధానమంత్రి మోదీ, కేసీఆర్ నోరు విప్పక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిత్యావసర ధరలు పెరిగాయని, కాంగ్రెస్ హయంలో రూ.185కే అమ్మ హస్తం పేరిట నిత్యవసర సరుకులు అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ రాగానే సన్న బియ్యం, అర్హులకు రేషన్ కార్డులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు సబ్సిడీ అందజేస్తామని, సబ్సిడీ ఇచ్చే కార్యక్రమం చేస్తుందని అన్నారు. అలాగే 6గ్యారెంటీలు అధికారంలోకొచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందన్నారు. రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు .రైతులకు ఉచితంగా విద్యుత్తును కాంగ్రెస్ ప్రభుత్వమే అందించిందని అన్నారు. కరెంటు సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్‌తో పాటు



భూ పాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ ఆలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభు త్వం మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస ప్రభుత్వం రా గానే ఇక్కడ ఒక్క లిఫ్ట్ ఏర్పాటు చేసి రైతులకి నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ రమ్యరావు, ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు,భూపాలపల్లి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మయాత్ అధ్య క్షుడు గడ్డం క్రాంతి, ఉపసర్పంచ్ చెంద్రయ్య, కేశారపు చెంద్రయ్య, ప్రభాకర్,సాగర్, ఎంపీటీసీ ఏనుగు నాగరాని, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతిరావు, ఇప్ప మొండయ్య, ప్రధాన కార్యదర్శి వెల్పుల రవి, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై దేవేందర్ అన్నారు. మండలంలోని గోవిందాపూర్, మాందారిపేట, సూరంపేట, గట్లకానిపర్తి గ్రామాల్లో సోమవారం ఎస్సై దేవేందర్ ఆధ్వర్యంలో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయని ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తూ బార్డర్ పోలీసులతో కవాతు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ నిర్భయంగా ప్రజాస్వామ్య బద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.



స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-హన్మకొండ

ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరికీ పోలింగ్ మరుసటి రోజు డిసెంబర్ 1న ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు జీవో 119 ప్రకారం స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సదాశివరెడ్డి, పెండెం రాజు వినతిపత్రం అందించారు. హనుమకొండ జిల్లాకు చెందిన ఉద్యోగ ,ఉపాధ్యాయులు వివిధ జిల్లాల్లోని వేరువేరు నియోజకవర్గాల్లో ఎన్నికల డ్యూటీ చేస్తున్నందువలన ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ కార్యాలయాలకు పోలింగ్ మరుసటి రోజు హాజరవడం ఉంటుందని, వెంటనే అందరికీ స్పెషల్ క్యాజువల్ లీవ్ మం జూరు చేయాలని కలెక్టర్‌ను కోరగా కోరడంతో సానుకూలంగా స్పందించా రని అన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి మోజెస్ తదితరులు ఉన్నారు.

పోలీసుల కవాతు

నవతెలంగాణ-వేలేరు



మండలకేంద్రం వేలేరు తోపాటు, పీచర, శాలపల్లి తదితర గ్రామాల్లో ఎస్సై డి.హరిత ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 30న జరిగే ఎన్నికల ఎన్నికల పోలింగ్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్‌లో ప్రజల స్వే చ్ఛకు ఎవరైనా భంగం కలిగిస్తే కటిన చర్య లుంటాయని హెచ్చరించారు.

ఫలితాల తరువాత కాంగ్రెస్, బీజేపీల అడ్రస్ గల్లంతు



- పరకాల నియోజకవర్గ గడ్డ... బీఆర్ఎస్ పార్టీ అడ్డ
- పరకాల రూపురేఖలు మార్చిన ఘనత నాదే
- ఆశీర్వదించండి యువత భవిష్యత్‌కు బాటలు వేస్తా
- పరకాల బీఆరఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-పరకాల

సిఎం కేసీఆర్ సహకారం, ప్రజల ఆశీస్సులతో పరకాల రూపురేఖలుమార్చి అభివృద్ధి, సంక్షేమంలో ఎంతో పురోగతిని సాధించుకున్నామని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పరకాల ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేసుకుని నూతన కార్యాలయం నిర్మాణం చేపట్టుకున్నామని పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలో దామెర, నడికుడలను నూతనంగా మండలాలు ఏర్పాటుచేసుకుని కార్యాలయాలు నిర్మించుకున్నామన్నారు. సీఎం కేసీఆర్ చొరవతో పరకాల పట్టణంలో 100 పడకల ఆసుపత్రి త్వరలోనే ప్రజలు అందుబాటులోకి రానున్నదని తెలిపారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభం చేసుకున్నాం. రేవూరి ఆనాడు టిడిపీలో నువ్వు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో నన్ను ఎదగకుండా అడ్డుపడింది నువ్వు కదా...?

కార్యకర్తలను ఓర్వ లేని గుణం, నిలువెల్ల అహం కారంగల వాడివి నువ్వు.. నన్ను విమర్శించడం సిగ్గుచేటు. నీ కాంగ్రెస్ పార్టీ నాయకులే నా గెలుపుకు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారని నీవు నియోజకవర్గంలో వందలాదికోట్ల రైల్వే లైన్ కాంట్రాక్టు పనులు చేసిన నువ్వు పరకాల నియోజకవర్గ ప్రజలకు చేసిందేమిటో తెలపాలని డిమాండ్ చేశారు. అన్నిరకాలుగా ప్రభుత్వ అనుమతులు తీసుకొని నేను ఏపని అయిన నేను చేస్తాను.. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశాను. మీసాలు, తొడలు కొట్టిన నాయకులనే పరకాల ప్రజలు తిరస్కరిస్తే వెళ్లిపోయిన వాళ్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు..ఆయన ఒచ్చి ఈయనని గెలిపిస్తాడట..నర్సంపేట, హనుమకొండ నియోజకవర్గాల్లో చెల్లని నాయకుడు పరకాలలో గెలుస్తానని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారం తమదేనని పగటికలలు కంటున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు డిసెంబర్ 3 తర్వాత తెలంగాణలో ఆ పార్టీల అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమన్నారు. పరకాల ప్రజలు విజ్ఞులు, తెలివిగలవారు. ఉద్యమాలు చేసిన వారు,పరకాల ప్రజలకి ప్రశ్నించేతత్వం గల వారు, మంచి చేసే నాయకుడిని ఎన్నికోవాలని విజ్ఞప్తి చేశారు.

పరకాల లో గడిచిన 10 ఏళ్లకాలంలో ప్రశాంతత వాతావరణం ఉంది. పరకా లలో గుండాలను చోటు లేదు.పరకాల నియోజకవర్గంకు పని చేసిన నాయకుడిని నేనే,మరింత పని చేసే వాడిని కూడా నేనే...ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. యువత మేలుకోవాలి దొంగలంతాఒకచోటచేరి రాబంధులాగా మన పరకాలకు వస్తున్నారు.వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దు. నియోజకవర్గంలో ఉన్న యువతకు భరోసా కల్పిస్తాం, కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉపాధి కల్పిస్తాం, మీ కష్ట నష్టాల్లో మీకు నేను తోడుగా గడిచిన 10 ఏండ్లు ఉన్నాను. ప్రజలందరి దీవెనలతో గడిచిన పది సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని అభివద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేశాను. మరొక్కసారి అవకాశం ఇస్తే మరింత అభివద్ధి,యువత భవిష్యత్ కు బాటలు వేస్తానని తెలిపారు.

కాంగ్రెస్,బిజెపి నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని, ఆగం కావద్దని పనిచేసే బిఆర్ఎస్ కే మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ ఎస్ నాయకు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపుల అభివృద్ధికి తోడ్పాటునందిస్తా

- ఆత్మీయ సమ్మేళనంలో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలో మున్నూరు కాపుల అభివద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ అభిరామ్ గార్డెన్స్‌లో వనభోజనాల కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందు గా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో దాస్యం ను ఘనంగా సన్మానించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోవారికి సంపూర్ణ మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మీలో ఒక బిడ్డగా నన్ను ఆహ్వా నించినందుకు, రానున్న ఎన్నికల్లో త నకు సంపూర్ణ మద్దతు ప్రకటించి భారీ మెజార్టీతో గెలి పిస్తామని చేసిన నా కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలుపుతున్నానని మున్నూరు కాపుల ఐక్యతకు వారి అభివద్ధికి ఎల్లప్పుడు అండగా నిలుస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్క మున్నూరు కాపు బిడ్డ ఒక్కో వినయ భాస్కర్ లా ఈ రెండురోజులు కష్టపడి భారీమెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు



సంఘం నాయకులు కటకం పెంటయ్య, మాడిషెట్టి శివ శంకర్, కనుకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రం సమగ్రాభివృద్ధి

- స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



నవతెలంగాణ-వేలేరు

కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని గొల్లకిష్టంపల్లి, లోక్యతండా, షోడాశపల్లి, మద్దెలగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ ఆధ్వర్యంలోని కాంగ్రెస్, అభివద్ధి చేసేది కాంగ్రెస్సేనని స్పష్టం చేశారు. సీఎం కేసిఆర్ ఉద్యమ సమయంలో అధికారంలోకి రాకముందు తెలంగాణ వస్తే ఇంటికోఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, కేజీటుపీజీ ఉచిత విద్య, తెలంగాణ వచ్చిన తర్వాత దళితుడే సీఎం అన్నాడు. కానీ తెలంగాణ వచ్చినతర్వాత పూటకో మాటచెప్పి ప్రజలను మోసం చేశాడని, తెలంగాణ ప్రభుత్వంలో పేపర్ల లీకేజీలుచేసి, ఉద్యోగాలు అమ్ముకోవడంతోవిద్యార్థులు ఉద్యోగం రాక ఆత్మహత్య చేసుకున్నారన్నారు. విద్యార్థులకు, ప్రజలకు మంచి రోజులు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని రేపు జరగబోయే ఎలక్షన్ లో కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవాలని సింగపురం ఇందిర కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి సంపత్, సద్దాం హుస్సేన్, మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్ నాయక్, పిన్నింటి తిరుపతిరెడ్డి, వనం సాంబయ్య, మాజీ జెడ్పిటీసి కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి కూరపాటి రమేశ్, కొలిపాక వెంకటేష్, సలీంమాలిక్, తిరుపతి, లకావత్ రవినాయక్, భూక్య రాజు, మురావత్ రాజు, రవి, సీతారాం, రాజేశ్ నవీన్, అఖిల్, రాములు, లక్ష్మణ్, శ్రీకాంత్, రమేశ్, సంపత్, భూక్య సుమన్, చందర్, అజ్మీర శంకర్,భద్రు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

సెయింట్ థెరిస్సా పాఠశాలలో మాక్ పోలింగ్



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో సోమవారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చల్లా యాకూ బ్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు మాక్ పోలింగ్‌లో భాగంగా బ్యాలెట్ పేపర్లతో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని ఓట్లు వేశారు. అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల ప్రకారం పాఠశాల విద్యార్థులు ఓటింగ్, ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు.

కార్యక్రమంలో కర స్పాండెంట్ యాకుబ్‌రెడ్డి, యాజమాన్యం మమతరెడ్డి, ఉపాధ్యాయులు దేవేందర్, రమేష్, శ్రావణి, రమ్య, సుధాకర్, శ్రీనివాస్, ప్రశాంతి, లావణ్య, మౌనిక, అనిత, రఘు పాల్గొన్నారు.

పకడ్బందీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు అవసర మైన అన్ని చర్యలు తీసుకొంటున్నామని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ముఖ్యఎన్నికలఅధికారులు రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్ని కల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులతో సమావేశమై ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలనిఅన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈవిఎం యంత్రాల తరలింపు కోసం అవస రమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో ఆర్‌ఓలు షేక్ రిజవాన్ బాషా, అశ్విని తానాజీ వాఖడే, కృష్ణవేణి, ఆర్డీఓ వాసుచంద్ర, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వనారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య, సీపీ అంబర్‌కిషోర్‌షా



నవతెలంగాణ-వరంగల్

స్వేచ్ఛాయుత, ప్రశాంత పారదర్శక, వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య , సిపి అంబర్‌కిషోర్‌ఝాలు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారు ఎన్నికల సాధారణ, పోలీస్, వ్యయపరిశీలకులు ఎస్.షణ్ముగ రాజన్, రాజేష్ కుమార్, అమిత్‌ప్రతాప్‌సింగ్‌లతో కలసి జిల్లా నోడల్ అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాఎన్నికల సంఘం నిబంధనల మేరకు మాట్లాడుతూ పోలింగ్‌కు 72 గంటల ముందు, 48 గంటలకు ముందు నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామని. 48గంటలకు ముందు నుండే 144 సెక్షన్ అమలు ఉంటుందని బహిరంగ సభలపై నిషేధం, 48గంటల సైలెంట్ పీరియడ్‌లో టీవీ, సోషల్‌మీడియా అనుమతులు లేవని అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎంసిసి ఉల్లంఘన జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు, ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి బృందాలకు తోడుగా ప్రతి మండలంలో ప్రత్యేకంగా క్విక్‌రెస్పాన్స్ బృందా లను నియమించి 24 గంటలు షిఫ్ట్‌ల వారిగా గట్టి నిఘా ఉంచుతూ సంఘటన స్థలానికి 15నిమిషాల్లో చేరుకుంటారన్నారు. ఫంక్షన్ హాల్స్,లో ఎక్కువగా వివాహాలు జరుగుతున్న దృష్ట్యా నోడల్ అధికారులు పోలీస్ అధికారులు సమన్వయంతో తనిఖీచేయాలన్నారు. అవసరమైతే లాడ్జింగ్, గెస్ట్‌హౌస్‌లలో ఎలాంటి మద్యం నిల్వఉండకుండా తనిఖీచేయడం జరుగుతుందన్నారు. వరంగల్ జిల్లా మూడు నియోజకవర్గాల ఎన్నికల విధినిర్వహణను జిల్లాలో కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అధికారుల అప్రమత్తం చేస్తూ తగిన సలహాలు సూచనలు అందిస్తున్నామని అన్నారు. ఎన్నికల విధినిర్వహణలో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పిస్తున్నట్లు చెప్పారు.

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 86 రూట్ లకు 76 సెక్టోరల్ అధికారుల ద్వారా పోలింగ్ బూత్ల కు సకాలంలో సామాగ్రి చేరి చేరేలా తీసుకుం టున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిపోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల సౌకర్యార్థం వీల్‌చైర్లు ఉంచుతూ వారికి సహాయంగా 18 ఏళ్లలోపు గల 800 విద్యార్థుల సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలో ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి అనగా నవంబర్ 28 సాయంత్రం 5 నుంచి సైలెంట్ పిరియడ్ నిర్వహించడం కొరకు తగుఆదేశాల జారీ చేశామన్నారు. ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించడం కొరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలతోపాటు వెబ్‌కాస్టింగ్, మౌలిక వసతులతో సిద్ధంగా ఉన్నామని వివరించారు.

మూడు నియోజకవర్గాల ప్రశాంతపోలింగ్ నిర్వహణకు 3 ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 29, 30 తేదీల్లో అనగా పోలింగ్ ముందురోజు, పోలింగ్ రోజు ప్రింట్ మీడియాలో వేసే ప్రకటన లకు ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ) ముందస్తు అనుమతి తప్పనిసరిగా ఉండాలని ఆదేశించినట్లు వివ రించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ పటిష్ట బందోబస్తు నడుమ ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉందన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కేంద్ర పోలీస్ అదనపు 8 కేంద్ర బృందాల బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని అన్నారు. దీనికితోడుగా ఇంటర్సెప్టర్ , బ్లూకోర్ట్ వాహనాల ద్వారా జిల్లావ్యాప్తంగా అనునిత్యం నిఘా ఉంచుతున్నట్లు సిపి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరం గల్ ఈస్ట్ రిటర్నింగ్ అధికారి రిజ్వాన్ బాషాషేక్, వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకాడే, నర్సంపేట రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కృష్ణవేణి, సంబంధిత జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కోసం ఉద్యోగుల తంటాలు - సరైన సమాచారం లేక తీవ్రఇబ్బందులు

- ఎన్నికల అధికారుల వైఫల్యం
- పోలీసులకు తప్పని తిప్పలు
- నేటితో ముగియనున్న గడువు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నికల విధుల్లో వున్న ఉద్యోగులకు సంబందించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపించింది. ఓటున్న నియోజకవర్గంలో కాకుండా చాలా మంది ఉద్యోగులు అధికారుల సూచనల మేరకు ఎన్నికల డ్యూటీ ఏ నియోజకవర్గంలో వుందో అక్కడే పోస్టల్ బ్యాలట్‌కోసం దరఖాస్తు చేసుకున్నారు. అలాంటి ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఎలాంటి సమాచారం రాకపోవడంతో వారంతా వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయాలతోపాటు హన్మకొండ ఆర్‌డిఓ కార్యాలయానికి తరలివచ్చారు.ఒకవైపు పలువురు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌లో తమ ఓటు హక్కును వినియోగించ ుకుంటుండగా, మరోవైపు చాలామంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ తమకు రాలేదని అధికారులు, కార్యాలయాల చుట్టు ప్రదక్షిణలు చేయడం కనిపించింది. పోలీసుశాఖకు సంబంధించి 42 మంది ఉద్యోగుల పోస్టల్ బ్యాలట్ లభ్యం కాక వారంతా హన్మకొండ ఆర్‌డిఓ కార్యాలయానికి వచ్చి అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యాలయం కాదు.. ఆ కార్యాలయానికి వెళ్లండంటూ ఇప్పటికీ మూడు కార్యాలయాలు తిరిగినా మేం ఎక్కడ ఓటు వేయాలో చెప్పడం లేదని వాపోయారు. ఎన్నికల విధులను నిర్వహించే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారు. మంగళవారం సాయంత్రంతో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే అవకాశం ముగియనుంది. పోలీసు సిబ్బంది పోలీసుస్టేషన్ నుండి ఆర్‌డిఓ కార్యాలయానికి పెద్ద మొత్తంలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తులు పంపినా, జాబితాలో వారిపేర్లు లేక తిరుగుముఖం పట్టారు. దీంతో పెద్దమొత్తంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే అవకాశం లేకుండాపోతుంది. ఇప్పటికైనా జిల్లా ఎన్నికల అధికారులు సమస్యను సిఇఓ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. హన్మకొండ



ఆర్‌డిఓ, వరంగల్ కలెక్టరేట్‌కు ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి పోస్టల్ బ్యాలెట్ జాబితాలో తమ పేర్లు లేకపోవడం పట్ల తీవ్రఅసంతృప్తిని వ్యక్తంచేశారు. ఓటుహక్కును విని యోగించుకోవాలని చెబుతున్న ఎన్నికలసంఘం ఎన్నికల విధులను నిర్వహించే ఉద్యోగులకే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించకపోవడం ఏమిటీ ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నికల విధులను నిర్వహించే ఉద్యోగులు తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే అవకాశముండగా, ఇందు కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఒకవైపు సమాచారం ఇవ్వకపోవడం, మరోవైపు జాబితాల్లో వారి పేర్లు లేకపోవడం గందరగోళంగా మారింది. ఒక ఉపాధ్యాయురాలు ఈనెల 23న పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా, మీకు సమాచారం రాగానే వచ్చి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఆర్‌డిఓ) కార్యాలయ సిబ్బంది తెలిపారు. సదరు ఉద్యోగి సమాచారం రాకపోవడంతో ఆదివారం సాయంత్రం ఆ కార్యాలయానికి వెళ్లి వాకబు చేయగా, మీ పేరు జాబితాలో వుందని, మీరువెంటనే పోస్టల్‌బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చని తెలిపారు. అప్పటికే సమయం సాయంత్రం 5.30 గం టలు కావడంతో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోలేక తిరిగి సోమవారం ఉదయంవెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాల్సి వచ్చింది. గ్రేటర్ వరంగల్ నగరం పరిధిలో వుండే ఉద్యోగులు వారికి ఇతర జిల్లాల్లో ఎన్నికల విధులను కేటాయించారు. వారంతా శిక్షణా కార్యక్రమంలో భాగంగానే విధులు నిర్వహించాల్సిన నియోజకవర్గ కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల అధికారులు సూచనల మేరకే ఉద్యోగులు వారి సూచనలను పాటిస్తూ దరఖాస్తు చేసుకున్నా వారికి పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. కొందరు ఉద్యోగుల పేర్లు జాబితాలో వున్నా సంబంధిత నియోజకవర్గ ఎన్నికల సిబ్బందివద్ద లేకపోవడంతో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోలేకపోయారు. దీంతో ఎన్నికల అధికారుల వ్యవహారశైలిపై ఉద్యోగులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో వ్యవసాయశాఖలో పనిచేసే ఒక అధికారిణి కమలాపూర్ (హుజురాబాద్ నియోజకవర్గం)లో ఓటు వేయాల్సి వుంది. ఆ అధికారిణి పోస్టల్ బ్యాలెట్‌కు ఎన్నికల విధులను నిర్వహిస్తున్న స్టేషన్‌ఘన్‌పూర్‌లో దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేరు లేదు. విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు చాలా మందికి పోస్టల్ బ్యాలెట్‌రాలేదు. పరకాలలో పనిచేసే ఒక టీచర్‌కు ఎన్నికల డ్యూటీ పరకాల నియోజకవర్గంలోనే పడగా, ఆమె ఓటును వరంగల్ పశ్చిమలో వినియోగించుకోవాల్సి వుంది. సదరు టీచరు పరకాలలో పోస్టల్ బ్యాలట్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆమె పేరు జాబితాలో లేదు.

పోలీసులకు తప్పని తిప్పలు

ఎన్నికల విధులను నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి సైతం పోస్టల్ బ్యాలెట్ కోసం తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. జనగామలో సిఐగా పనిచేసే ఒక అధికారి తన ఓటును స్టేషన్‌ఘన్‌పూర్‌లో వినియోగించుకోవాల్సి వుంది. పోస్టల్ బ్యాలెట్ కోసం అందరి దరఖాస్తులను పోలీసు స్టేషన్ నుండి ఆర్‌డివో కార్యాలయానికి పంపారు. జాబితాలో వీరి పేర్లు లేవు.

ఫారమ్ 12 అవసరమే లేదు..

ఎన్నికల విధులను నిర్వహించే ఉద్యోగులు డ్యూటీ ఆర్డర్ తీసుకునేక్రమంలో ఎపిక్‌కార్డుని సమర్పిస్తున్నామని, దాని ఆధారంగా పోస్టల్‌బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తే సరిపో తుందని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సం ఘం ఉద్యోగులకు ఎన్నికల విధులను నిర్దేశించాక వారి నుం డి ఎపిక్‌కార్డు తీసుకోవడంవల్ల సదరు ఉద్యోగిఎక్కడి ఓటరు, ఏ పోలింగ్‌బూత్ అనేది తెలిసిపోతుందని, అటువంటప్పుడు మళ్లీఫారమ్12 అవసరమేముంటుందని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

వివరణనిచ్చే వారేరి..?

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల అధికారి (ఆర్‌డిఓ, హన్మకొండ) కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన అధికారులకు వివరణనిచ్చే నాథుడే కరువయ్యారు. ఒక్కోఉద్యోగి పరకాల నియోజకవర్గంలో ఎన్నికల డ్యూటీ పడగా, అక్కడే శిక్షణకు హాజరై అక్కడే పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఓటు హక్కును వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వినియోగించుకోవాల్సి వుండగా, పరకాల ఆర్‌ఓను అడిగితే మీరు ఇక్కడకాదు.. హన్మకొండ ఆర్‌డిఓ కార్యాలయానికి వెళ్లాలని చెప్పడంతో వారంతా హన్మకొండ ఆర్‌డిఓ కార్యాలయానికి వచ్చి వాకబు చేస్తే వారి పేర్లలో కొన్ని పేర్లు వున్నాయి. కొన్నిపేర్లు లేవు.. దీంతో వారంతా తీవ్ర అసంతృప్తి, అసహనాన్ని వ్యక్తం చేస్తూ వెనుతిరిగారు.

గజ్వేల్, వర్ధన్నపేట, భూపాలపల్లి, జనగామ, వరంగల్ తూర్పు, పరకాల తదితర ప్రాంతాల్లో ఎన్నికల విధులను నిర్వహించాల్సిన ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా ఎన్నికల అధికారులు ఈ సమస్యలను పరిష్కరించి మాకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

c m y k

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లకు చర్యలు

- ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ

డిసెంబర్ 3న జరిగే శాసనసభ ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. సోమవారం కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, రవిష్ గుప్తా, రమణ సరస్వతి, పోలీస్ అబ్జర్వర్ సుజిత్ కుమార్, డీసీపీ సీతారాం, ఉప ఎన్నికల అధికారిని సుహాసిని, ఏసీపీలు సంబంధిత ఎన్నికల అధికారులతో కలిసి పెంబర్తిలోని ఎంజేపి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్పూర్, పాలకుర్తి, జనగామ



నియోజకవర్గాలకు సంబంధించి వేరువేరుగా కంపార్ట్మెంట్లు నిర్మించడం జరిగిందని, కౌంటింగ్ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ రోజు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం

- కాంగ్రెస్‌ను నమ్మి పదేండ్లు వెనుకకి పోవొద్దు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారనిదేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం నిలిచిందని నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. సోమవారం సముద్రాల, ఇప్పగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఆనాడు గ్రామంలో ఉపాధి లేక వలస వెళ్ళేవారని దేవాదులకు రూపకల్పన చేస్తే, నేడు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఇప్పగూడెం నాగుల కుంటలిఫ్ట్ ఏర్పాటు చేసి, సాగునీరు అందించి, ఆరు నెలల్లో సమస్యను పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతమని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, అధికారంలో ఉన్నపుడు ఎవరొచ్చినా పని చేసి పెట్టానని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతులను ఆగంచేసే పని తప్ప మరొకటి లేదన్నారు. 3గంటల కరెంటు కావాల్నా.. 24గంటల కరెంటు కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలని, తప్పదారి కాంగ్రెస్‌కు ఓటేస్తే మోసపోతారని అన్నారు. నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉండి, రాజకీయాలకతీతంగా పని చేస్తానని అన్నారు.



ఆలోచన లేకుండా ఓటేస్తే పది యేండ్లు వెనక్కి పోతామని, ప్రజలకు మేలు చేసే కారు గుర్తుకు ఓటేసి ఆదరించి, గెలిపించాలని తనతో సేవ చేయించుకోవాలని అభ్యర్థించారు. కోమటి గూడెం గ్రామంలో సర్పంచ్ గూడెల్లి అశోక్ అధ్వర్యంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, వెంకట క్రిష్ణారెడ్డి, తోట వెంకన్న, రాంనర్సయ్య, ఎల్లాగౌడ్, అజయ్ రెడ్డి, యాకయ్య, తాటికొండ కుమార్,ఉపసర్పంచ్ ఇమ్మడి ప్రసాద్, రాజు, బొంకూరి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : MOKU KANAKA REDDY **, H.NO.2-2-144, CPI(M) OFFICE, NAGULAKUNTA, UNDER BRIDGE ROAD, JANGAON - 506167**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **JANGAON - 98**

I, MOKU KANAKA REDDY **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Jangaon	386/2016 (PT 307/2016)	Pending	147, 341, 188 R/W 149 IPC - PS: JANAGAON
2	Jangaon	440/2018 (PT CC NO.997/2018	Pending	188 IPC - PS: JANAGAON
3	Hanumakonda SC, ST Court	311/2021 (PT SC.NO,198/2021)	Pending	3(1) (r)(s) SC/ST POA Act - PS: JANAGAON
4	Hanumakonda SC, ST Court	89/2023	Pending	143, 447, 427, 386, 506 r/w 149 IPC, Sec 3(1)(f)(g)(r) (s)& 3 (2)(v-a) SC/ST POA Act 1989 - PS: BACHANNAPET
5	Jangaon	92/2023	Pending	143, 447, 427, 386, 506 r/w 149 IPC - PS: BACHANNAPET

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d

MOKU KANAKA REDDY



ప్రశ్నించే ప్రజా గొంతుకలు కమ్యూనిస్టులు

- చట్ట సభలకు కమ్యూనిస్టులను పంపాలి - మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

ప్రశ్నించే గొంతుకులైన కమ్యూనిస్టులను చట్టసభలకు పంపించాలని సీపీఎం అభ్యర్థి మోకు కనకా రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జనగామ పట్టణంలోని గానుగుపహాడ్, వడ్లకొండ, గ్రామాలతోపాటు, పట్టణంలోని ఎస్ రెడ్డినగర్‌కాలనీ, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ప్రచారం కోసం వస్తున్న మోకు కనకా రెడ్డిని ప్రజలు డప్పు చెప్పులు కోలాటం ఆటలతో స్వాగతించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ బూర్జువ సిద్ధాంతాలతో దోపిడీలక్ష్యంగా ప్రజలవద్దకు వస్తున్న కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులను తరిమికొట్టాలన్నారు. డబ్బుల సంచులు తీసుకువచ్చి ఓటర్లను కొనేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజాస్వామ్య విధానాన్ని మంటల కలుపుతున్న బూర్జువ పార్టీలను బొందపెట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పక్కకు పెట్టి అధికారం డబ్బు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకలైన కమ్యూనిస్టులు శాసనసభలకు వెళ్లాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తనకు సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు. అలాగే జనగామ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బోడ నరేందర్, నాయకులు సాంబరాజు యాదగిరి, మీట్యా నాయక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మార్పు కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

- కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మార్పు కావాలంటే కాంగ్రెస్‌ని గెలిపించాలని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. సోమవారం మండలంలోని నమిలిగొండ, సముద్రాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాయ మాటలు చెప్పి రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. 30యేండ్ల రాజకీయ అనుభవం అని చెబుతున్న కడియం నియోజకవర్గానికి చేసిన మేలు శూన్యమన్నారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో ఒక్కసారి కాంగ్రెస్‌ని బలపరచి ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలన్నారు. కేసీఆర్ పుణ్యమాని డబల్ బెడ్ రూంఇండ్లు, దళిత బంధు వచ్చినోళ్ళంతా ఏం చేస్తారో..? ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని, చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, పీఏసీఎస్ ఛైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కుందూరి అశోక్ రెడ్డి, సర్పంచ్ గుండె విజయ నర్సయ్య, రాజు, ఎంపీటీసీ పడిశాల సుగుణ వెంకటేష్, లలిత శ్రీనివాస్, స్వాతి రెడ్డి పాల్గొన్నారు.

మామిడాల యశస్వినిరెడ్డిని ఆశీర్వదించండి : ఝాన్సీ

నవతెలంగాణ-దేవరుప్పుల



యువత రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్‌పార్టీ చిన్న వయస్సురాలైన మామిడాల యశస్వినిరెడ్డికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ కేటాయించిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున ఆశీర్వదించాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ధర్మాపురం పరిధిలో ఉన్న పలు తండాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. భాగంగా జాన్సీ రెడ్డికి టపాసులు పేల్చి, డప్పుచప్పుల్లతో, కోలాటాలతో, బతుకమ్మలతో ఎదురేగి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. పలువురు నాయకులు, కార్యకర్తలు జాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనకు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని, ఇప్పుడున్న ప్రభుత్వం యువతను పట్టించుకోలేదని, ఏ పార్టీలు కూడా ఇంతవరకు యువతకు ఎమ్మెల్యే టికెట్ ఒక్కరికీ కూడా ఇవ్వలేదన్నారు. ఒక్క కాంగ్రెస్ పార్టీనే ఒక 26 ఏళ్ల అమ్మాయికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్‌తోనే యువత బాగుపడుతుందని, మేము రాజకీయాల్లోకి వచ్చిందే మీకు సేవ చేసేందుకే, బీఆర్ఎస్ నాయకులు మీకు డబ్బులు ఇచ్చినా తీసుకోండని, కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ నాయక్, నాయకులు, మహిళా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

c m y k

బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ అనుసరిస్తున్న నియంత కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, రేషన్ కార్డులు, ఉద్యోగాలు, ఉపాధి కల్పన ఇవ్వని బీఆర్ఎస్ ఏమొహంపెట్టుకొని రాష్ట్ర ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నారని ప్రశ్నించారు.దేశమొత్తం విస్తరించాలని ఆశపడుతున్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాద ఆగడాలు తెలంగాణ రాష్ట్రంలో చెల్లవని బీజేపీకి రాష్ట్రంలోఉనికి లేకుండా చేస్తామని అ పార్టీ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా దక్కవని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్-సీపీఐ పార్టీల పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపునకు పార్టీ శ్రేణులు గ్రామ స్థాయిలో అహర్నిశలు శ్రమించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు జె.వెంకన్న, బి.వీరన్న, పి.కోటి, యం.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని కాకతీయనగర్ ఏరియాలో ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుగ్గి కృష్ణను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. నిత్యం ప్రజా సమస్యల పై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు, సీనియర్ నాయకులు వెంకన్న, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, వెన్ను మోహన్, రామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం గెలుపు... ఇల్లందు అభివృద్ధికి మలుపు

నవతెలంగాణ-గార్ల



అనునిత్యం ప్రజల సమస్యలపై సుదీర్ఘ పోరాటాల నిర్వహిస్తూ ఇల్లందు నియోజకవర్గ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన సీపీఎం ఇల్లందు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి దుగ్గీ కృష్ణ గెలుపు ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి ఒక మలుపు అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, కందునూరి కవిత, భూక్య హరినాయక్‌లు అన్నారు. ఇల్లందు నియోజకవర్గ సీపీఎం అసెంబ్లీ అభ్యర్థి దుగ్గీ కృష్ణ గెలుపును కాంక్షిస్తూ మండల పరిధిలోని దుబ్బగూడం, గోపాలపురం, పినిరెడ్డిగూడెం,గార్ల, ముల్కనూరు తదితర గ్రామాలలో సోమవారం సీపీఎం శ్రేణులు కరపత్రాలతో విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరల ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో కొత్త హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, ప్రజలు వారి ఎన్నికల హామీల మాయలో పడవ వద్దని కోరారు. స్వాతంత్ర్య కాలం నుండి దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించి ప్రజలకు కాంగ్రెస్ ఒరగబెట్టింది ఏమీ లేదని మరల అధికారమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని అరచేతిల్లో వైకుంఠం చూపిస్తూ మాయమాటలతో కాంగ్రెస్ ప్రజల ముందుకు వస్తుందని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ అన్ని రంగాల ప్రజల హక్కులకై అనునిత్యం ఉద్యమిస్తున్న సీపీఎం అభ్యర్థి దుగ్గీ కృష్ణ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచారంలో మండల నాయకులు కె.ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వర్లు, ఐ.గోవింద్,ఎ.సత్యవతి,యం.నాగమణి,ఎల్లయ్య, ఉపేందర్ రెడ్డి, జె.సత్యం, నాగరాజు, టి.నవీన్, పి.వీరన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : ఝాన్సీ రెడ్డి

- చిన్నవంగరలో కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నవంగర గ్రామానికి చెందిన యాసారపు కృష్ణ, యాసారపు అంజమ్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు, వార్డు సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలోని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మీకోసమే అమెరికా వదిలామని, అండగా తోడుంటామని చెప్పారు. పాలకుర్తి ప్రజలు మార్పును కోరుకుంటున్నారని పేర్కొన్నారు.యశస్విని రెడ్డిని గెలిపించి, అసెంబ్లీకి పంపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాంపాక లావణ్య ఐలయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జలగం ప్రభాకర్, రాంపాక అశోక్, రాంపాక శేఖర్, జలగం రంజాన్, రాంపాక యాకయ్య, యాసారపు రజిత యాకయ్య, యాసారపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఎంకు గెలుపును ఆయుధంగా ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య

నవతెలంగాణ-గార్ల



తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే సీపీఎం పార్టీ అభ్యర్థికి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీలో మాట్లాడేందుకు అవకాశం ఆయుధంగా ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య కోరారు. స్దానిక మంగపతిరావు భవనంలో వి.పి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం జరిగిన మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల ఎన్నికల ప్రచారం-సమీక్ష సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే ఈ ఎన్నికలను సీపీఎం ప్రతిష్టాత్మకంగా తీసుకుని బలమైన స్థానాలలో పోటీ చేస్తుందని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అహర్నిశలు శ్రమించి నియోజకవర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. అధిక ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు, రైతులు, కూలీలు, ఆశలు, అంగన్‌వాడీ వాడి, గ్రామ పంచాయితీ కార్మికులు, హమాలీ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకెపి, వివోఏలు, విద్యుత్, మున్సిపల్, ఆటో, రిక్షా తదితర కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమాలలో అందోళనలు, ధర్నాలు చేస్తున్న ఎర్ర జెండా పార్టీకి అండగా నిలుస్తున్న సీపీఎం పార్టీని ఎమ్మెల్యేగా గెలిపించి పదవిని కట్టబెడితే ప్రజల తరపున అసెంబ్లీలో గళం విప్పుతారని స్పష్టం చేశారు. అధికార దాహంతో ఆచరణ సాధ్యం కాని హామీలను ఇస్తున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రచార సమయం ముగుస్తుండటంతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉందని ఓటర్లు ప్రలోభాలకు తలొగ్గి 5 సంవత్సరాల పాటు తమ ఓటు హక్కును వృథా చేసుకో వద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో పాలక పార్టీలు అమలు చేసే ధన ప్రవాహంలో కొట్టుకుని పోవద్దని, ఓటుకు 500-1000 రూపాయలు ఇచ్చి గెలిచాక స్వలాభం కోసం పార్టీలు మారే అభ్యర్థులు కావాలో..? నిరంతరం ప్రజల మధ్యలో ఉండి పోరాటాలు చేసే సీపీఎం అభ్యర్థి కావాలో..? ఓటర్లు అలోచించి ఓట్లు వేయాలని కోరారు.ఉద్యమ నేపథ్య పోరాట చరిత్ర కలిగిన మండల ప్రజలు పోరాటాల పార్టీకి ఈ ఎన్నికలలో పట్టం కట్టి దుగ్గి కృష్ణ పోటి చేస్తున్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా, మండల కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్,కందునూరి కవితా,భూక్య హరి,జి.రాజారావు, ఎ.సత్యవతి, ఐ.గోవింద్, కె.ఈశ్వర్‌లింగం, యం.నాగమణి, ఎ.వీరాస్వామి, ఎల్లయ్య, ఉపేందర్ రెడ్డి, బి.లోకేశ్వరావు, సత్యం, కై బాబు,ఎ.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

మతోన్మాద బీజేపీ శక్తులను ఓడించండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ ఆఫీసులో ఆ పార్టీ మండల కమిటీ అత్యవసర సమావేశం, కామ్రేడ్ మారుతినేని పాపారావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శి, సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 10 ఏళ్ల కాలంలో అధికారంలో ఉండి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా బడా పెట్టుబడిదారులకు ద్వారాలు తెరిచి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి చౌకగా అప్ప జెప్పారన్నారు. కేంద్ర, బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు కూడా అదేరాగంతో ఎన్నికల బరిలో ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ, నియామకాలు చేపట్టక పోవడం వలన ఎంతో మంది యువతీ, యువకులు నిరాశకు గురైతమ ప్రాణాలను వదులుకున్నారని, ఇదిముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వ హత్యలేనని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పదేళ్లలో నిరుపేదలకు రేషన్ కార్డు ఇవ్వలేని ప్రభుత్వం ఏదైనా ఉన్నదా అంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.ఇప్పటికైనా మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు, సకల జనులు మేల్కొని మతోన్మాద బీజేపీని ఓడించాలని, అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో భూ కబ్జాదారులను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గునిగంటి రాజన్న, సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, రైతు సంఘం, జిల్లా నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి, సీపీఎం మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య, వేల్పుగొండ సావిత్ర, జాటోతు వెంకన్న, గోడిశాల వెంకన్న, పార్టీ సభ్యులు గంజి సంజీవరెడ్డి, ముద్రకోలా శ్రీను, పుట్ట ముత్తయ్య, కదిర రాజు, పోతురబోయిన ఉప్పలయ్య, సుంకరి వెంకన్న, లాకావత్ బాలు, ఏనుగు సూరారెడ్డి, సారయ్య, నీరుటి జలంధర్, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ని ఓడించండి : నిరుద్యోగ జేఏసీ

నవతెలంగాణ-తొర్రూరు



గత పదిఏళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యార్థి నిరుద్యోగులు తీవ్రంగా అన్యాయానికి గురయ్యారని, బీఆర్ఎస్‌ని ఓడించాలని తొర్రూరు విద్యార్థి నిరుద్యోగుల జేఏసీ నాయకులు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంధు మహేందర్, ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ సురేష బాబులు అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కేసీఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి, కేజీ టు పీజీ ఉచిత విద్య, పెండింగ్లో దాదాపు 5వేల కోట్ల స్కాలర్షిప్‌లు, రియంబర్స్మెంట్, గురుకులాలకు సొంతభవనాలు లేక, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయక, రాష్ట్రంలో విచ్చలవిడిగా ప్రైవేటు యూనివర్సిటీలను అనుమతినిస్తూ, కార్పొరేట్ మాఫియాను ప్రభుత్వం దగ్గరుండి పెంచడం ఇలాంటి అనేక హామీలిస్తు నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేశారని విమర్శించారు. ఇలాంటి ఈ కేసీఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టేవిధంగా విద్యార్థులు నిరుద్యోగులు పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లను లీక్ చేస్తూ, పేపర్లను అమ్ముకుంటూ అనేక మంది నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడిన కేసీఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దాదాపు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల కానీ, డిగ్రీ కళాశాల తీసుకరాకపోవడం అత్యంత సిగ్గుచేటు అని అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో గురుకులాలు లేక, సంక్షేమ వసతి గృహాలు లేక, విద్యార్థులు అందరూ అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనంతటికి కారణం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి వేతనాలు అందక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అమీర్, ఏబీవీపీ. గంగాధరి సిద్దు, ఎన్ఎస్‌యుఐ బాణాల మధు, నిరుద్యోగ జేఏసీ నాయకులు శివరాత్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయాక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని బాల్యతండా గ్రామ పంచాయతీలోని చిన్నతండాలో, గౌరారం గ్రామపంచాయతీలోని వినోబా నగర్‌లో మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భానోత్ హరిప్రియ నాయక్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

దుద్దిళ్ల గెలుపు ఖాయం.. ఆరు గ్యారెంటీలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల గెలుపు ఖాయమని కాంగ్రెస్ నాయకులు ఆశా భావం వ్యక్తం చేశారు. సోమవారం తాడిచెర్ల, కాపురం గ్రామాల్లో సోనియాగాంధీ ప్రవేశా ఎట్టిన ఆరు గ్యారెంటీ పథ కాలపై విస్తృతంగా ప్రచా రం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, కాంగ్రెస్‌ను ఆదరించాలని తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబును భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మంథని నియోజకవర్గంలో విద్య, వైద్యంపై శ్రీదర్ బాబు పెద్దపీట వేశారన్నారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు కేశారపు చెంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు రాజేశ్వర్ రావు, ఇందారపు ప్రభాకర్, బూడిద సాగర్, బొబ్బిలి రాజు గౌడ్, సారయ్య, రాములు, ఓదెలు, సతీష్, రవిందర్ రావు, సమ్మయ్య, మధు, రాజా సమ్మయలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్తన్నకే సంపూర్ణ మద్దతు

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కనుకుంట్ల విజయకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కనుకుంట్ల విజయకుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఉద్యమకారుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఉద్యమకారులకు ఎలాంటి భరోసా ఇవ్వకపోగా ఎప్పుడు కూడా ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తమ సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి సత్తన్నకు ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఉద్యమకారులందరూ కాంగ్రెస్‌ను ఆదరించి సత్తన్నను అధిక మెజార్టీతో ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నల్లా రాధాకృష్ణ, దామెర సతీష్, ఎండి.నజీర్, జావిద్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విజయశాంతి రాక

నవతెలంగాణ-మహదేవపూర్



నేడు(మంగళవారం) రోజున ఉదయం 11గంటలకు సభ స్థలం గోదావరిఖని రోడ్డు బస్ డిపో మంథనిలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా విజయశాంతి, చీఫ్ కోఆర్డినేటర్, చీప్ ప్లానింగ్ కోఆర్డినేషన్ కమిటీ ఇతర కాంగ్రెస్ పార్టీ ప్రము ఖులు వస్తున్నారు. మంథని నియోజక వర్గ ప్రజలు, కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, మెనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు

మనస్థాపానికి గురై యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లి మండల కేంద్రానికి చెందిన సబ్బాని కిరణ్(32) మనస్థాపానికి గురై ఘనప సముద్రం చెరువులో పడి సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై మచ్చ సాంబమూర్తి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లికి చెందిన కిరణ్ ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని బంధువులు భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దీనిపై నాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా సోమవారం గణప సముద్రం చెరువులో మృతదేహం దొరకగా కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు.

ఈవీఎం, బ్యాలెట్ నమూనాలపై అవగాహన

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మండలంలోని చంద్రుపల్లి గ్రామంలో ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి జాడి శివరామకష్ణ ఆధ్వర్యంలో బ్యాలెట్ నమూనా, ఈవీఎంల గురించి సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేస్తా : జీఎస్ఆర్

నవతెలంగాణ-గణపురం



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దేవుడి సాక్షిగా అమలుచేస్తానని సీపీఐ బలపరిచిన భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు ఆయన స్వగ్రామం బుద్ధారంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు శేషాచార్యులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ హామీ అఫిడవిట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలో గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. నియోజకవర్గ ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తూ, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతానని, నిజాయితీగా ఉంటానన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నడుచుకుంటానని ఈఅఫిడవిట్ లో పేర్కొన్నారు.

ఆదరించి ఆశీర్వదిస్తే గొప్పగా పని చేస్తా : పుట్ట మధుకర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



ఐదేండ్లకోసారి వచ్చే ఎమ్మెల్యే, ఎంపీ ఓటు మన భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని, గొప్పగా ఆలోచన చేసి ఓటును సద్వినియోగం చేసుకోవాలని, తనను ఆదరిస్తే గొప్పగా పనిచేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహదేవ్‌పూర్ మండలంలోని పెద్దంపేట, సూరారం, మహదేవ్‌పూర్‌లో ఆదివారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు కేవలం గ్రామ సమస్యలు మాత్రమే పరిష్కారం అవుతాయని, ఎమ్మెల్యే ఓటు మన జీవితాలను నిర్ణయిస్తాయని చెప్పారు. నేడు ఎన్నికలు వచ్చాయంటే అనేక పరిస్థితులు మారుతుంటాయని, ప్రస్తుతం లెంకల గడ్డ నుంచి మహదేవ్‌పూర్ వరకు ప్రచారం చేస్తుంటే లీడర్లు ఒక్కవైపు ప్రజలు ఒక్కవైపు ఉన్నట్లు కన్పిస్తోందన్నారు. ఎన్నికలు వచ్చాయంటే పార్టీలు మారుతున్న లీడర్ల వైఖరిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. ఆదరించి అక్కున చేర్చుకునిపదవులు ఇస్తే దగ్గరుండి వెన్నుపోటు పొడిచారని వాపోయారు. మహదేవ్‌పూర్‌కు చెందిన ప్రజాప్రతినిదులు ఎన్నికల సమయంలోనే మోసం చేశారని, ఒక ప్రజాప్రతినిధిపై అవి శ్వాసం పెట్టించి, మళ్లీ ఆయన కాపాడాడని, అవిశ్వాసం పెట్టించనోళ్ల చెంతకే మళ్లీ చేరారన్నారు. మరో నాయకుడు నమ్మించి మరీ పార్టీ మారాడని వివ రించారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థి నాలుగేండ్లుగా కనబడతలేడని, ప్రజలు ఎవరూ నమ్మరంటూ ఉపన్యాసాలు ఇచ్చి నేడు మళ్లీ ఆ పార్టలోకి ఆఅభ్యర్థి చెంతకు పోవడం సిగ్గుచేటన్నారు. ఈనాడు తనపై గెలువాలని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మంచోడిగా నటిస్తూ చేతికి మట్టి అంటకుండా లీడర్లను ఒకవైపుకొంటూ మరోవైపు మాజీ నక్సలైట్లను, స్మగ్లర్లను, రౌడీలను పార్టీలోచేర్చుకుంటున్నారన్నారు. తాను ఈ స్థాయికి ఎదిగి అడ్డుగా ఉన్నానని రాజకీయంగా ఖతం చేయాలని అనేకకుట్రలు చేస్తున్నారని, గత ఎన్నికల్లో నా ఓటమికికారకులను పంచన చేర్చుకున్నాడని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సంక్షేమఫలాలు అందుతాయని, మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి రాంగానే ఎన్నికల మేనీఫెస్టోను అమలు చేస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావుమహాదేవపూర్ సూరారం సర్పంచ్లుశ్రీపతి బాపు నాగు లక్ష్మారెడ్డి మండల నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కను భారీ మెజార్టీతో ఆదరించాలి

కాటాపూర్‌లో విస్తృత ప్రచారం

నవతెలంగాణ -తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోడి సతీష్ అన్నారు. గత రెండు రోజుల నుండి కాటాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా యూత్ అధ్యక్షులు కోడి సతీష్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ముజాఫర్, యూత్ నాయకులు మర్రి నరేష్, ముత్తినేని లక్ష్మయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మాజీద్(మజ్జు), మద్దూరి రాములులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీని గెలిపించాలని కోరారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క అనునిత్యం ప్రజలతోనే ఉంటారని సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాటాపూర్ దాని పరిసర గ్రామాలలో ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ములుగు నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండా నేనన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెహమాన్, గడదాసు సారయ్య, సీనియర్ నాయకులు మేడిశెట్టి ఆనందం, మంకిడి సమ్మయ్య, పుల్లూరి నాగార్జున్, సురభాగ భిక్షపతి ఆగబోయిన సంతోష్, వట్టం సంతోష్, కనుమల్ల శ్రీను, జాజా వెంకటయ్య, ఎర్ర సమ్మయ్య, కొండాయి సమ్మయ్య, మోరే భిక్షపతి, సాంబశివరావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో కేసీఆర్ మేనిఫెస్టోపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేండ్లు రాష్ట్రంలో పరిపాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి భరోసా ఇచ్చిందని, సీఎం కేసీఆర్ అంటేనే ప్రజలకు ధైర్యమని, పుట్ట మధును గెలిపిస్తేనే మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనీఫెస్టోలో పొందుపర్చిన పథకాలు ప్రతి కుటుంబానికి మేలు చేసేలా ఉన్నాయని, ముఖ్యంగా గృహిణీలకు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారప్రతినిధి, కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య, మంథని మార్కెట్ డైరెక్టర్ దేవర్నేని రాజేశ్వరరావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, నాయకులు సిద్ధుల ఓదెలు, చల్లా కుమారస్వామి, మంథని సమ్మయ్యలు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్: మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌ని గెలిపించాలని కోరుతూ కాళేశ్వరం మున్నూరు కాపు యువకులందరు గత కొన్ని రోజులుగా మజీద్‌పల్లి వార్డులో ప్రచారం నిర్వహి స్తున్నారు. పుట్ట మధు గెలిస్తేనే మంథని అభివృద్ధి వైపుగా అడుగులు వేస్తుంన్నారు. గతంలో అయన చేసిన సేవలను ప్రజలు మరవకూడదన్నారు. ఆడప సంతోష్, బొల్లెం రాజశేఖర్, చిగురు సంతోష్, బొల్లెం పవన్, రంజిత్, వినయ్, సాయి, కుమ్మరి రవితేజ, మరిశెట్టి సంతోష్, రాజేందర్, ఆడప పవన్, సిరంగి రాజ్ కుమార్, పంతంగి సతీష్, ఆడప సడవాలి, కావేరి చెంద్రు, అంజి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త లచ్చులు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం సర్పంచ్ భర్త బీఆర్ఎస్ సీనియర్ నేత మోహన్ రెడ్డి సమక్షంలో సోమవారం నాయకపోడ్ కులానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పెద్ది లచ్చులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ డైరెక్టర్ ఓగేష్ గౌడ్ ఇమ్రాన్‌లు పాల్గొన్నారు.

మావోయిస్టుల వాల్‌పోస్టర్ల కలకలం

వతెలంగాణ-మహదేవపూర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పలిమెల మండలంలో మావోయిస్టు పార్టీ పేరిట వెలసిన వాల్ పోస్టులు కలకలం రేకెత్తిస్తోంది. ఒకవైపు పోలీస్ బలగాలు మావోయిస్టుల కోసం కూంబింగ్ చేపడుతున్నప్పటికీ మావోయిస్టులు కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. సోమవారం పలిమెల మండల కేంద్రంలో సర్వాయిపేట రహదారిలో ఒక చోట, కల్వర్టుకు మరో ప్రదేశంలో మావోయిస్టు ఏటూరునాగారం మహదేవపూర్ ఏరియా కమిటీ పేరిట వాల్ పోస్టర్లు వెలిశాయి. ఓట్ల కోసం వస్తున్న రాజకీయ పార్టీ లను నాయకులను నిలదీయాలని, సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించే వరకు బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని పేర్కొన్నారు. భూమిలేని దళితులకు 5 ఎకరాల సాగు భూమిని ఇస్తారా?ఎస్సీల్లో ఏబిసిడిల వర్గీకరణ అమలు చేస్తారా. దళిత పేదలందరికీ దళిత బంధు వర్తింప చేయ గలరా? ఈ డిమాండ్లన్నింటిని పరిష్కరించాలని పాలక పార్టీల ముందు పెట్టి ప్రశ్నించాలని ఏటూరు నాగారం - మహదేవపూర్ ఏరియా కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)పేరిట ఈ పోస్టర్లు వెలిశాయి. బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టు కేంద్ర కమిటీకి ఇప్పటికే పిలుపునిచ్చిన నేపథ్యంలో ఛత్తీస్గఢ్ సరిహద్దు రాష్ట్రంలో ఎన్నికల సమయంలో మందు పాత్ర పేలడంతో ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా పలిమెల మండల కేంద్రంలో మావోయిస్టుల పేరిట జిరాక్స్ తీసిన వాల్ పోస్ట ర్లను వేయడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పోస్టర్లు వేసింది అసలు మావోయిస్టుల పనేనా లేదా ఎవరైనా కావాలని వేసిందా అని పోలీసులు విచారణ చేపడుతున్నారు.

పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి

పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్ల పై సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి వికాస్‌రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆర్‌డీఓతో కలిసి పాల్గొన్నారు. అసెం బ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 28 సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈవీఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి రమాదేవి సంభందిత అధికారులు పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లు చేయాలి :అభయ్ నందన్ అంభస్తా

పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అంభ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అంభస్తా, పోలీస్ పరిశీలకులు అమిత్ కుమార్, వ్యయ పరిశీలకులు కౌశిక్ రాయ్ పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు చేస్తున్న భద్రతా ఏర్పాట్ల పై రివ్యూ నిర్వహించారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అంభస్తా మాట్లాడుతూ... గతంలో భూపాలపల్లి మావోయిస్టు పరివాహక ప్రాంతమని, ఇక్కడ పటిష్టంగా భద్రత కల్పించే సజావుగా ఎన్నికలు నిర్వహించాలని, ఈవీఎంత్రాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి రిసెప్షన్ కేంద్రానికి తరలించే సమయంలో అవసరమైన మేర ఎస్కార్ట్ కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది సామాగ్రి భద్రత కోసం నైట్ హాల్ట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఎస్పీ కిరణ్ ఖారే మాట్లాడుతూ 26 రూట్లలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో 26 హెడ్ కానిస్టేబుల్, 84 పోలిస్ కానిస్టేబుల్, 56 హెూం గార్డులు, 184 మంది సిజె హెూం గార్డుల, 252 మంది కేంద్ర భలగాల సేవలు వినియోగించుకుంటున్నామని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి : ఎన్నికల పరిశీలకులు

జిల్లాలో సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల సాధారణ, పోలిసు, వ్యయ పరిశీలకులు అభయ్ నందన్ అభిస్తే, అమిత్ కుమార్, కౌశిక్ రాయ్ సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్నికల భద్రత, ఎలక్షన్ నిర్వహణలో భాగంగా జిల్లా ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత, సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పెంచాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఈవీఎంలను పటిష్ట బందో బస్తు మధ్య తరలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు, అనంతరం ఎస్పీ భద్రతా ప్లానింగ్, బందోబస్తు, పకడ్బందీ పోలింగ్ నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్ట్ ఎఫెక్టేడ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టామని అన్నారు. అంత రాష్ట్ర ,ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్పోస్టుల్లో నిఘా పెంచి ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో నేరాలకు పాల్పడే రౌడీ షీటర్, సమస్యలు సష్టించే వారిని బైండోవర్ చేశామని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటేసేలా చర్యలు చేపట్టామని వెల్లడించారు. డీఎస్పీలు రాములు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, ఉమాచారి, భూపాలపల్లి, చిట్యాల, కాటారం, మహాదేవ్‌పూర్ సీఐలు, రామ్ నర్సింహారెడ్డి, వేణు చందర్, రంజిత్ రావు, కిరణ్, ఎస్బీ, ఇన్స్పెక్టర్ సూర్య ప్రకాశ్, ఎలక్షన్ సెల్ ఇంఛార్జ్ పులి వెంకట్ పాల్గొన్నారు.

ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి : కలెక్టర్

నవంబర్ 29, 30న పత్రికలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల జారీ కోసం ముందస్తుగా జిల్లా కేంద్రంలోని ఎంసిఎంసి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం నియోజకవర్గంలో పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి నవంబర్ 28 సాయంత్రం 4 గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ పాటించాలని, సైలెన్స్ పిరియడ్‌లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల సర్వే వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించినట్టు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సజావుగా ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలి

డీఎస్పీ రాములు

నవతెలంగాణ-చిట్యాల

అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రత కల్పిస్తున్నట్లు భూపాలపల్లి డీఎస్పీ రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీస్ క్యాంపులో చిట్యాల మొగుళ్లపల్లి టేకుమట్ల మండలాలకు చెందిన పోలీస్ సిబ్బంది బలగాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి రాములు కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులకు పలు సూచనలు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి భద్రతా ఉంటుందని పేర్కొన్నారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆయా మండలాలకు చెందిన పోలీస్ ఎన్నికల సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, ప్రలోభాలు సమస్యలు ఉత్పన్నమైతే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సిఐ వేణు చందర్, ఎస్సైలు జంగిలి రమేష్, శ్రీధర్, సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు భారీ బందోబస్తు

నవతెలంగాణ- తాడ్వాయి

ఎన్నికల ప్రచారానికి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఏటూర్ నాగారంలో రోడ్ షోలో పాల్గొనడానికి వస్తున్న సందర్భంగా సోమవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాడ్వాయి ఎస్సై ఆధ్వర్యంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. 163 తాడ్వాయి జాతీయ రహదారిపై పస్రా నుండి తాడ్వాయి, తాడ్వాయి టూ ఏటూర్ నాగారం రహదారి పొడవునా ప్రతి మోరీ, కల్వర్టులు, బ్రిడ్జిలు తనిఖీలు నిర్వహించారు. వాహనాలను చెక్ చేశారు. ఎలాంటి అసాంఘిక దుశ్చర్యలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలకు సహకరించాలని కోరారు.

ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో రిటర్నింగ్ అధికారి అంకిత్ అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్‌తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆమె పాల్గొన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో మాట్లాడారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రచార సమయం ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 28 సాయంత్రం 4గంటలకు, ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి : జిల్లా కలెక్టర్

నవంబర్ 29, 30న పత్రికలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల జారీ కోసం ముందస్తుగా జిల్లా కేంద్రంలోని ఎంసిఎంసి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్ని కల అధికారిణి ఇలా త్రిపాఠి తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం : రత్నాకర్ ఝ

పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ములుగు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైక్రొ అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝ, ములుగు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అంకిత్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, జరగబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు, మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలన్నారు. పోలింగ్ టీంతోస్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది మైక్రోఅబ్సర్వర్లు తదితరులు పాల్గొన్నారు

నిబంధనల మేరకు విధులు నిర్వహించాలి : ఎస్పి

ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పిలుపునిచ్చారు. ఈ నెల 30న జరుగు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగటానికి గాను జిల్లా పోలీస్ బాలగాలతో పాటు సిఆర్పిఎఫ్ బలగాలను జిల్లాకు కేటాయించారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధి లో గల స్థానిక కొండరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ములుగు జిల్లా ఎస్పీ సిఆర్పిఎఫ్ సెక్షన్ అధికారులు సిబ్బందికి ఎన్నికలకు సంబంధించి సోమవారం బ్రీఫింగ్ ఇచ్చారు. ఎస్పీ ఎన్నికలకు సంబంధించి పార బలగాలు పాటించాల్సిన విధి విధానాలు తెలియచేశారు. పస్రా ఏజెన్సీలో మావోయిస్టు ప్రాబల్యం ఎక్కువగా ఉన్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ శంకర్, ఎస్సై షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించండి

సొసైటీ సీఈవో సత్యనారాయణ

నవతెలంగాణ-వెంకటాపురం

రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల పాలు కాకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల లోనే విక్రయించాలని సొసైటీ సీఈవో ఆర్వి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ.2203, కామన్ రకం రూ.2182 ధర నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలు జరుపుకోవచ్చు అన్నారు. తక్కువ ధరకు దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అటవీ ఉత్పత్తులను దళారులకు తక్కువ రేటుకు అమ్మరాదు

జీసీసీ డివిజనల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ- తాడ్వాయి

అటవీ ఉత్పత్తులను దళారులకు తక్కువ రేటుకు అమ్మి మోస పోవద్దని, గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఏటూర్‌నాగారం డివిజనల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. గత మూడు రోజుల నుండి తాడ్వాయి ఏజెన్సీలోని గ్రామాలలో జీసీసీ మేనేజర్ దేవ్, సిబ్బందితో కలిసి అడవి ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలపై విస్తతంగా పర్యటించారు. ఇప్పపువ్వు, విష ముష్టి గింజలు, అడవి ఉత్ప త్తులు సేకరిస్తున్న ఆదివాసి కుటుంబాల తో కలిసి వారికి అడవి ఉత్పత్తుల సేకరణపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతిలో ఇప్పపువ్వు, ముష్టి గింజలు, తేనె, చీపుర్లు చింతపండు చిల్లగింజలు, ఉసిరి, తప్సి జిగురు మొదలగు అటవీ ఉత్పత్తులను సేకరించాలని అవగాహన కల్పించారు. జిసిసి ద్వారానే కొనుగోలు చేసి ఆదివాసి కుటుంబాలకు ఆర్థికంగా లబ్ధి చేకూరేలా సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ జాటోతు దేవ్, జూనియర్ అసిస్టెంట్లు సాంబయ్య, సతీష్, సేల్స్ మెన్ లు రాజయ్య, బద్రు, అటవీ ఉత్పత్తి సేకరణదారులు, తదితరులు పాల్గొన్నారు.

9

నవ తెలంగాణ

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

మంగళవారం నవంబర్ 28, 2023 www.navatelangana.com

23వ పీఎల్‌జీఏ వారోత్సవాలు ఘనంగా జరుపుకుందాం

వెంకటాపురం వాజేడు మావోయిస్టు కార్యదర్శి సుధాకర్

నవతెలంగాణ-వెంకటాపురం


డిసెంబర్ 2 నుంచి 8వరకు 23 వ పిఎల్‌జీఏ వారోత్సవాలు ఘనంగా జరుపుకుందామని వెంకటాపురం-వాజేడు మావోయిస్టు కార్యదర్శి సుధాకర్ సోమవారం పిలుపునిచ్చారు. ప్రజల విముక్తి గెరిల్లా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఏర్పడి 23 ఏళ్లు పూర్తవుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మండలాల్లో విప్లవ ఉత్సాహంతో ధృడ సంకల్పంతో ఉత్సవాలు ఘనంగా జరుపుకుందామని ప్రజాసంఘాలకు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా యుద్ధ నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలైన బీజేపీ, బీఆర్ఎస్ ఎత్తిస్తున్నాయన్నారు. వారి వ్యూహాలను తిప్పికొడదామన్నారు. వెంకటాపురం వాజేడు మండలాల్లో ప్రజలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. పీఎల్‌జీఏను బలపేతం చేసేందుకు భారీ స్థాయిలో రిక్రూట్మెంట్లు జరుపుకుందామని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యేగా సీతక్కను గెలిపిస్తే మంత్రినే...

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-ములుగు

సీతక్కను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రి కాబోతుందని మీ ములుగు జిల్లా అభివద్ధి కాబోతుందని,సేవ చేసే సీతక్క కావాలా.. హామీలు ఇచ్చి అమలు చెయ్యని వాళ్ళు కావాలా ప్రజలే తేల్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తీన్మార్ మల్లన్న అన్నారు.ములుగు మండలం లోని జంగాల పల్లి, ఇంచర్లకాశిం దేవిపేట, దేవగిరి పట్నం బరిగ లోని పల్లి గ్రామాల్లో సోమవారం రాత్రి ఎమ్మెల్యే సీతక్క తో కలిసి ఎన్నికల ప్రచారంలో తీన్మార్ మల్లన్న పాల్గొని



మాట్లాడారు. ఒక ఆదివాసి గిరిజన బిడ్డ మీరు కష్టాల్లో ఉంటే మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకునే సీతక్క పై ఈ రాష్ట్ర ప్రభుత్వం కక్ష కట్టిఓడించడానికి ముఖ్యమంత్రి కెసిఆర్,కేటీఆర్ తన బినామీలను పంపించి డబ్బులతో ఓడించాలని చూస్తున్నారని అన్నారు. ప్రజలు ఆలోచన చేసి మీకు అండగా ఉండే నాయకురాలు సీతక్క కావాలా మిమ్ముల దోచుకునే బీఆర్ఎస్ నాయకులు కావాలా తేల్చుకోవాలన్నారు. కరోనా వచ్చిన, కష్టం వచ్చిన ఇతర ఆపత్కాలంలో సీతక్క ముందే ఉంటుందని ఇలాంటి నాయకురాలిని గెలిపిస్తే మంత్రి అయ్యి సేవ చేస్తుందన్నారు. సీతక్క ను బారీ మెజార్టీతో ఆదరించాలని పిలుపునిచ్చారు.

మీ సమస్యలు పరిష్కరిస్తా : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర

నవతెలంగాణ-రేగొండ

అనుభవం గల వైద్యుని దగ్గరికి వెళితే మన రోగాలు ఎట్లా నయం అవుతాయో అలాగే రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన తనకు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో అవగాహన కలిగి ఉన్న నేను మీ సమస్యలను వైద్యుని లెక్క పరిష్కరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గోరికొత్తపల్లి మండలం రాజక్క పల్లి, ఇజ్జయ్యపల్లి, బాలయ్యపల్లి, చిన్న కోడెపాక, దామరాంచపల్లి, చెన్నపూర్, రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి, తిరుమల గిరి, కోటంచ గ్రామాల్లో ఇంటిటి ప్రచారం నిర్వహించి, గ్రామాల్లో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గండ్ర రమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి వక్తికి ఆరు కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. గ్రామాలు విద్యుత్ కాంతులతో వెలుగుతున్నాయని, ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రజలు అందరు ఆలోచించి ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తంటాలు



పడాల్సి వస్తుంది అన్నారు. బీఆర్ఎస్ వస్తే పంటలు పండుతాయని, వ్యవసాయం బాగుండాలంటే బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. భూపాలపల్లి న్యాయవాదులు దామరంచపల్లి గ్రామానికి వచ్చి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతు తెలిపారు. అనంతరం తిరుమలగిరి శివారులో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు వెళ్లారు. వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గోరికొత్త పల్లి మండల అధ్యక్షులు మటిక సంతోష్, రేగొండ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, జడ్పీటీసీ సాయిని విజయ, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సాంబారి సాయి కుమార్, సర్పంచులు బుర్ర భాగ్యలక్ష్మి అశోక్, ఐలయ్య, గుండు బుచ్చమ్మ, నీలా నీలంబరం, దేవునూరి ప్రణతి శ్రీనివాస్, కట్ల రాణి మధుసూదన్ రెడ్డి, జంగేటి నరేష్, పబ్బా శ్రీనివాస్, గ్రామకమిటి అధ్యక్షులు కునూరు సదానందం, కష్ణ రెడ్డి, అశోక్, పంచగిరి సుధాకర్, సీనియర్ నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, ఎంపీటీసీ లు జూపక రమేష్, బోట్ల కవిత సామ్రాట్, శనిగరపు వెంకన్న, ఎర్రబెల్లి రవీందర్ రావు, కేసి రెడ్డి ప్రతాప్ రెడ్డి, ఐలి శ్రీధర్, నాయకులు బైరీ శైలజ రెడ్డి, గుండు సదానందం, మైస బిక్షపతి, రూపిరెడ్డి చంద్రారెడ్డి, బైరి ప్రకాష్ రెడ్డి, రజనీకాంత్, ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

మీ పేదింటి బిడ్డను ఆశీర్వదించండి

కొంగు చాపి ఓట్లు అడిగిన బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

మీ ఏదింటి బిడ్డగా నన్ను ఈ ఒకసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపాలని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రజలను కొంగు చాపి వేడుకుంది. సోమవారం జరిగిన కేటీఆర్ రోడ్‌షో లో భాగంగా నాగజ్యోతి ముందుగా మాట్లాడారు. జిల్లాలో ఉన్న సమస్యలను కేటీఆర్‌కు నాగజ్యోతి తెలిపారు. నేను పేద గిరిజన బిడ్డను చావైనా బతుకైనా మీతోనే ఉంటా నంటూ నాగజ్యోతి విలపించింది. గతంలో పేరుకు మాత్రమే అన్నట్లుగా కొనసాగిన ఎమ్మెల్యే సీతక్క ఎలాంటి అభివృద్ధి పనులు చేసిందో ప్రజలు గుర్తించాలన్నారు. ములుగు జిల్లా అభివృద్ధి జరగాలంటే కేవలం బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ వల్లనే సాధ్యమవుతుందన్నారు. రానున్న రోజుల్లో కేటీఆర్, కెసిఆర్ వల్లే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇంకా కొత్త సంక్షేమ పథకాలు వస్తాయని ప్రజలకు తాను అండగా ఉండి పథకాలను వర్తింప చేస్తానని తెలిపారు. .ప్రజలు ఒకసారి ఆలోచించుకొని బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు.



బీరెల్లి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బీరెల్లి కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బీరెల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి వంగరి రమేష్, బీఆర్ఎస్ పార్టీ నుండి సంఘ రాజు రమేష్, అల్లెం నరసింహారావు, గొంది లక్ష్మి నరసయ్యకు ములుగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క కండువలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ములుగులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క మరొకసారి గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి బహుమానంగా అందజేస్తామని తెలిపారు. బీరెల్లి దాని పరిసర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇల్లు, ఇల్లు, గడప, గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దయ వెంకటేశ్వర్లు(కోడి), కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-పలిమెల

లెంకల గడ్డ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సహా ఉప సర్పంచ్ వార్డు సభ్యుడు పుట్ట మధు సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరుతున్నామని అన్నారు. పుట్ట మధుకర్‌ను భారీ మెజార్టీతో ఆదరించేలా కృషి చేస్తామన్నారు. పలిమెల మండలంలో అత్యధిక మెజార్టీతో ముందుకు తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజుతో పాటు, లక్ష్మి మరో పదిమంది కార్యకర్తలు పార్టీలో చేరగా పుట్ట మధుకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జర్నలిస్టుల గుడిసెలకు పట్టాలివ్వాలి

సీనియర్ పాత్రికేయులు సతీష్, మురళి

నవతెలంగాణ-ములుగు

మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రభుత్వ భూమిలో వెంకటాపూర్ జర్నలిస్టులు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలని సీనియర్ పాత్రికేయులు బేతి సతీష్, ఒద్దుల మురళీ అధికారులను కోరారు. శాంతియుత దీక్ష లో భాగంగా సోమవారం పాలంపేట జర్నలిస్టుల కాలనీ వద్ద వారు మాట్లాడారు..కేసీఆర్ జర్నలిస్టుల కు ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి జర్నలిస్టులు వారధిలాంటి వారని అన్నారు. అలాంటి జర్నలిస్టుల ను పట్టించుకోక పోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు పట్టించుకోకపోవడం మూలంగానే పాలంపేట్ లోని ప్రభుత్వ భూమిలో తాము గుడిసెలు వేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల అనంతరం ఏ ప్రభుత్వం వచ్చిన తమకు వెంటనే ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు, రమేష్, భిక్షపతి, యుగేందర్, ధర్మ రఫీ, కష్ణ, సంపత్, ప్రశాంత్, చంద్రమౌళి,సారంగం తదితరులు పాల్గొన్నారు.

టీఏ, డీఏ కింద రూ.1000 ఇవ్వాలి

ఆశా యూనియన్ (సీఐటీయూ)జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ-ములుగు



అసెంబ్లీ ఎన్నిక ల సందర్భంగా పోలింగ్ బూత్ దగ్గర మెడికల్ క్యాంప్ లో విధులు నిర్వహిస్తున్న ఆశాలకు, వైద్య సిబ్బందికి ఒకరికీ రూ.1000 చొప్పున టిఏ, డిఏ కింద ఇవ్వాలని ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ సోమవారం జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలు సమయం సందర్భంలేకుండా నిరంతరంక్షేత్ర స్థాయిలో అందరికి అన్ని రకాల ఆరోగ్య వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఆశా లకు వేతనాలు లేకుండా పనిని బట్టి పారితోషికాలు ఇస్తూ ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అసెంబ్లీ ఎన్నిక ల్లో డ్యూటీ చేస్తున్నా ఆశాలకు టీఏ, డీఏలు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

నేడు సాయంత్రం 5గంటల వరకే...

ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమరానికి నేడు మంగళవారం సాయంత్రం 5గంటలకు తెరపడనుంది. ఎక్కడెక్కడ బలహీనంగా ఉన్నామో తెలుసుకున్న పార్టీల నాయకులు మిగిలిన కొన్ని గంటల సమయాన్ని ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఓవైపు ఓటుకు నోటు పంచుతూనే మరోవైపు పోల్ మేనేజ్మెంట్‌పై నజర్ పెట్టారు. ఇప్పటి వరకు జరిగిన ప్రచారం ఒక ఎత్తయితే ఓటరు తమ మనసులో గుర్తును ముద్రించి పోలింగ్ కేంద్రంవద్దకు తీసుకెళ్లడానికి కీలకంగా భావిస్తున్న అభ్యర్థులు, అనుచరులు ఆ పనిలో నిమగ్నమయ్యారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీలు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్న పరిస్థితి.

దళితుల ఆత్మగౌరవం పెంచిన కేసీఆర్‌కే మద్దతు

తెలంగాణ దళిత ఐక్యత సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నెమలి బాలకృష్ణ


నవతెలంగాణ-గోవిందరావుపేట


దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తూ ఆత్మ గౌరవం పెంచిన కేసిఆర్ కే తెలంగాణ దళిత ఐక్యత సమితి సంఘం మద్దతు ఉంటుందని, బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో ఆదరించాలని తెలంగాణ దళిత ఐక్యత సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నెమలి బాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దళిత ఐక్యత సమితి సమావేశంలో మాట్లాడా రు. 60 ఎండ్ల కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దళితులకు తీరని అన్యాయం జరిగిందన్నారు.గత ప్రభుత్వాలు ప్రకటించిన దళిత సంక్షేమ పథకాల ప్రకటనలకే పరిమితం అయ్యాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దళితులను



కూలీలను చేస్తే తెలంగాణ ఎరుపాటు తరువాత తెలంగాణ రాష్ట్ర సాధకులు, రథ సారథి ముఖ్యమంత్రి కేసిఆర్ పదునైన ఆలోచనలో పుట్టిన దళిత బంధు ద్వారా10 లక్షల రూపాయలు ఇస్తు యజమానులను చేశాడని అన్నారు. దళిత బందుతో పాటు దళిత వాడలలో రోడ్లు, కరెంట్, నీళ్ళు సదుపాయాలు కల్పించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. సచివాలయానికి డాక్టర్ అంబేద్కర్ పేరు పెట్టి 120 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి దళితలకు ఆత్మ గౌరవాన్ని పెంచిది కేసిఆర్ అని అన్నారు. హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసిఆర్ కావాలంటే బడే నాగాజ్యోతిని దళితుల అంత ఒక్కటై ఆశీర్వదించాలని కోరారు. రాబోయే 5 ఎండల్లో ములుగు నియోజకవర్గంలో ములుగు కాబోయే ఎమ్మెల్యే బడే నాగ జ్యోతి అధ్వర్యంలో ప్రతి తెల్ల రేషన్ కార్డ్ ఉన్న దళిత కుటుంబాలకు దశల వారీగా దళిత బందు అందుతుందన్నరు. అసైన్డ్ భూములకు పట్టాలు భూమి పైన సర్వ హక్కులు కల్పిస్తూ దళిత బందు ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుడపక రాజేందర్, వేల్పుల శ్రీకాంత్, దర్శణాల సంజీవ, మంథని రాజేందర్, అమరారపు గాంధీ, వేల్పుల బాబు,పసుల భద్రయ్య, చుంచు యాకోబు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సందర్శకులతో కిక్కిరిసిన ఆలయాలు









నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని కోటగుళ్లకు కార్తీక శోభ సంతరించుకుంది. పదివేల మట్టి దీపాలతో ఆలయాన్ని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అలంకరించారు. కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సోమవారం కావడంతో ఆలయానికి సందర్శకులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నరేష్ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో కరీంనగర్ డీఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి రాజేశ్వరప్రసాద్, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్ సుమతి, గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, సుచరిత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కరీంనగర్ లలితాదేవి మహిళలకు వాయినాలు సమర్పించారు. అనంతరం అర్చకులు ముసునూరు నరేష్, గంగాధర్‌లు సందర్శకులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గణపురం : గణపురం మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సోమవారం కార్తిక సోమవారం పురస్కరించుకొని గౌడ కులస్తులు పెద్ద ఎత్తున పూజలు చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివలింగం ఓం దీపాలంకరణతో పలువురుని ఆకట్టుకుంది. మార్కా చిన్న మొగిలి గౌడ్, మార్క కుమార్ గౌడ రవీందర్, గడ్డమీది రవీందర్ గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, మాదాసు రవి గౌడ,' మాదాసు అర్జున్ గౌడ్, సురేష్ గౌడ్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కళకళలాడిన కాళేశ్వరం

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులతో కళకళలాడింది. తెల్లవారుజామున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి నదిలో పుణ్య స్థానాలు ఆచరించారు. అనంతరం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇతర పూజ కార్యక్రమాలు పాల్గొని మొక్కులు చెల్లించారు. మహిళలుఉసిరిగ చెట్టు కింద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానంకు సుమారు రూ.6లక్షలు ఆదాయం వచ్చినట్టు దేవస్థానం అధికారులు తెలిపారు.

నదీ హారతి కార్యక్రమం

మహదేవ్‌పూర్ : శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం, పంచరత్నాలలో ఐదవరోజు కార్తీక మాసం సందర్భంగా సోమవారం సాయంత్రం మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో కోలాటం నృత్య ప్రదర్శన మధ్య దేవస్థానం నుండి త్రివేణి సంగమం వద్దకు వెళ్లి నది హారతి కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో అర్చక స్వాములు వేద పండితులతో పంచ హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడీ రామ్ రెడ్డి, శ్యామ్ సుందర్, కాళేశ్వరం ఎంపీటీసీ రేవల్లి మమత, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, సిబ్బంది, గ్రామస్తులు, సేవాసమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప చక్రస్థానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప చక్రస్థానం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. మండలంలోని అయ్యప్ప స్వాములు అందరూ మండల కేంద్రం లోని హరిహర క్షేత్రంలో అత్యంత భక్తి శ్రద్ధలతో చక్రస్థానం కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం స్వామివారిని నగర సంకీర్తనం చేస్తూ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించిప్రజలకు స్వామివారి దర్శనాన్ని కలిగించారు. గ్రామ ప్రజలు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఒకపక్క మండలం మొత్తం రాజకీయ కార్యక్రమాలతో వేడెక్కి ఉండగా మరోపక్క అయ్యప్ప స్వాములు శాంతి యుతంగా నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది.

కేటీఆర్ రోడ్ షోకు తరలిన గులాబీ శ్రేణులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఏటూర్‌నాగారంలో సోమవారం జరిగిన కేటీఆర్ ఎన్నికల రోడ్ షో కార్నర్ మీటింగ్‌కు మండలం నుండి గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాయి. ఇప్పటికే రెండు దఫాలుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన గులాబీ దండు ఎంతో ఉత్సాహంతో కేటీఆర్ మీటింగ్‌కు తరలివెళ్లారు. మండలంలో ఈసారి ఎలాగైనా సరే మెజారిటీ సాధించాలని లక్ష్యంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్, ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి హరిబాబు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్ సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. ప్రచారంలో చివరి విడతలు భాగంగా కేటీఆర్ రోడ్ షోకు మండలం నుండి భారీగా జనాలను తరలించడంలో పై నాయకులు సఫలీకృతం అయ్యారు. నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతుండడం విశేషం.

బీఆర్ఎస్‌లో చేరిన అడుప మల్లయ్య

నవతెలంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్‌లో మహాదేవపూర్ మండల కేంద్రంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సమక్షంలో అడుప మల్లయ్య బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పుట్ట మధుకర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్ లో చేరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం మహిళ ఇంఛార్జి కేదారి గీత, మహిళ అధ్యక్షురాలు ఒడేటి స్వప్న, మాజీ మండల అధ్యక్షులు అన్నమనెని అరుణ, సీనియర్ నాయకులు తాడకల రమేష్, పోత వెంకటస్వామి, సాగర్ల రవీందర్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

సత్తన్న గెలుపు కోసం పూజలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రం లోని గణపేశ్వరాలయం కోటగుళ్ళ సాయిబాబా దేవాలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయాలను దర్శిం చుకుని గండ్ర సత్యనారాయణ రావు వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లాలని ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్గూరి దేవేందర్‌రావు, జోడు ప్రదీప్ ముదిరాజ్, సన్నీ గౌడ్, పెండ్యాల వెంకటేష్, దిండు రమేష్ మాదాసు వరుణ్ గౌడ్ వడ్లకొండ గణేష్ ఓడపల్లి తరుణ్, కొండపాక వికాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ అధ్యక్షుడు బల్ల రాకేష్ బీఆర్ఎస్ లో చేరిక

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బీజేపి బూత్ కన్వీనర్ బల్ల రాకేష్,సీనియర్ నాయకులు అడుప రాజులు భరాస అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ప్రజాసేవలో కొనసాగుతున్న పుట్ట మధును కాపాడుకోవడం బాధ్యతగా భావించి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,సీనియర్ మండల నాయకులు పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్,అట్టెం రాజేందర్, సుంకరి సరేందర్, చకినాల విజేందర్,జల్లారపు సందీప్,సల్వాల కష్ణ స్వామి, అంగజాల శ్రీకాంత్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మాపూర్‌లో పోలీస్ కవాతు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్‌లో సోమవారం పోలీస్‌కవాత్ నిర్వహించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా మహాదేవపూర్ సిఐ కిరణ్, ఎస్ఐ రాజ్ కుమార్‌లు గ్రామాలలోని అన్ని వీధుల గుండ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కల్వర్టు తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమములో మహాదేవపూర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ బాబు గెలుపు కోసం ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్, పలిమెల మండలాల్లో సోమవారం ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు పోతారం సీన్ అలియాస్ ఎడ్ల శీనుకాంగ్రెస్ పార్టీ మంథని ఎమ్మెల్యేడి శ్రీధర్ బాబు గెలుపు కోసం భారీ వాహనాలతో ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరుతూ ముకునూరు, బోర్‌గూడెం, దమ్మూరు సర్వాయిపేట, పలివెల పంకన, లింగలగడ్డ, పెద్దపేట, అంబటిపల్లి, కృష్ణాపేట అనకాపల్లి, రాపల్లికోట, సూరారంగ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు.

నవతెలంగాణ
జనగామ
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గోపాలగిరి గ్రామంలో ఇటీవల మరణించిన ఎనమాల వెంకటపతి కుటుంబ సభ్యులను పరామర్శించిన వెంకటపతి 1986-87 చెందిన పదో తరగతి బ్యాచ్ స్నేహితులు వారి కుటుంబానికి 41,500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో వెంకటపతితో ఉన్న చిన్నప్పటి అనుబంధాలను గుర్తుచేసుకొని చింతిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రత్యక్షంగా రాని మిత్రులు మొబైల్ ఫోన్ ద్వారా సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సలావుద్దీన్, మిర్యాల నరేందర్ రెడ్డి, గంగిశెట్టి రమేష్, ఎనమాల శ్రీనివాస్, ఊరు రామకృష్ణ, మాందాటి వెంకట్ రెడ్డి, రఘు రామ ఆల్వార్, వెన్నం వెంకన్న, తుమ్మ యాకూబ్ రెడ్డి పాల్గొన్నారు.



నిర్భయంగా ఓటింగ్‌లో పాల్గొనండి : కలెక్టర్

- ఎపిక్ లేదా ఫోటో గుర్తింపు కార్డు తప్పని సరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ శాసన సాధారణ (2023) ఎన్నికలకు సంబంధించి జనగామ జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ని యోకజకవర్గాల వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు, ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డుతో కాని ఏదేని ఫోటో గుర్తింపు కార్డుతోకాని పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌళిక వసతులను కల్పించి తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవిఎం)లు, మెటీరియల్‌ను సిద్దం చేశామని, అవసరమైన సిబ్బందికి ఇప్పటికే తగు శిక్షణను ఇచ్చామని, తగిన వాహనాలను కూడా సిద్ధం చేసినట్లు వివరించారు. ఒక్కో నియోజకవర్గానికి పోలింగ్ అధికారులు, సహాయ అధికారులు, క్లర్క్స్, మైక్రో అబ్జర్వర్‌లను 125 శాతం నుండి 130 శాతం వరకు కేటాయించినట్లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లను కూడా అదే శాతంలో సిద్ధం చేసినట్లు చెప్పారు. 3వ విడుత సిబ్బంది ర్యాండమైజేషన్‌ను వెంటనే పూర్తి చేసి ఎవరికి ఎక్కడ ఎన్నికల డ్యూటీ పడిందో తేలుస్తామన్నారు. ఈనెల 29న ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్‌ను అందజేస్తామని, ఎన్నికలు పూర్తై బ్యాలెట్ బాక్స్‌లు కౌంటింగ్ కేంద్రాలకు చేరేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి అంతా నిశ్శబ్దం ఏర్పడుతోందని, 144వ సెక్షన్ అమలులోకి వస్తోందని, లౌడ్ స్పీకర్లు పని చేయవని, రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రచారం కూడా నిలిచి పోతోందని చెప్పారు. ఈ నెల 29న సాయంత్రంలోపు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లో ప్రచారంలో ఉన్న స్థాని కేతరులైన వ్యక్తులు ఆయా ప్రాంతాలను విడిచిపెట్టి వెళ్ళిపోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే పోలింగ్ సమాచార స్లిప్‌లను ఓటర్లకు పంపిణీ చేశామని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశామని, ఎన్నికల విధుల్లో పాల్గొనే మహిళా సిబ్బందికి ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు తగిన సహాయ సహకారాలను అందిస్తారని, ఆ మేరకు వారికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులకు అంగన్‌వాడీ టీచర్లతో పాటు పంచాయతీ కార్యదర్శులు కూడా వసతి ఏర్పాట్లు చేస్తారన్నారు. 99.9 ఓటరు స్లిప్‌లను ఇప్పటికే పంపిణీ చేశామని తెలిపారు.

వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు...

వికలాంగుల కోసం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, వారికి అవసరమైన రవాణా సౌకర్యాన్ని అధికారులే కల్పిస్తారని, రాజకీయ పార్టీల సహయ సహకారాన్ని కోరొద్దని చెప్పారు. సాక్ష్యం యాప్ ద్వారా వికలాంగులు పోలింగ్‌కు సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చన్నారు. 80 సంవత్సరాల పై బడ్డ ఓటర్లు 1476 మంది ఇంటి నుండి ఓటు వేసేందుకు ధరఖాస్తు చేసుకున్నారని, వారిలో 1398 మంది ఇప్పటికే తమ ఓటును వినియోగించుకున్నారన్నారు. జనగామ నియోజకవర్గం నుండి 659 మంది, స్టేషన్‌ఘన్‌పూర్ నుండి 230 మంది, పాలకుర్తి నుండి 144 మంది ఉద్యోగులతో పాటు 35 నియోజకవర్గాలకు చెందిన 1659 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం ధరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. 240 సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో 4గురు పోలీసులు ఎన్నికల విధుల్లో ఉంటారని చెప్పారు. ఇప్పటి వరకు చెక్ పోస్టుల ద్వారా రూ.6,82,90,572లను సీజ్ చేసినట్లు, రెండురోజుల క్రితం పాలకుర్తిలో రూ.98 లక్షలు సీజ్ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుహాసిని, కలెక్టరేట్ పరిపాలనాధికారి రవీందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం బంద్ : ఆర్వో రోహిత్ సింగ్

పాలకుర్తి : తెలంగాణలో ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని నేడు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచారాలకు ముగింపు ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు. సోమవారం రోహిత్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు రెండు రోజుల ముందే ఎన్నికల ప్రచారాన్ని ముగించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేశారని, రాజకీయ నాయకులు సౌండ్ సిస్టంతో పాటు ప్రచారాన్ని ముగించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రచారంతో పాటు వైన్స్ షాపులను బంద్ చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుండి 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని తెలిపారు.

బ్యాలెట్ ఓటు వేసిన ఎన్నికల అధికారులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

శాసన సభ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఎన్నికల అధికారులు సోమవారం డివిజన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి అందరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వాసం రామ్మూర్తి, అధికారులు హరిప్రసాద్, రాజేందర్, పీఓ, ఏపీఓ, ఓపీఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయండి

- కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



నవతెలంగాణ-రఘునాథపల్లి

కాంగ్రెస్ కార్యకర్తలు గెలుపుకోసం సైనికులుగా పనిచేయాలని, 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేయాలని స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి మహిళలకు అవకాశం రాలేదని ఈసారి కచ్చితంగా మహిళా అభ్యర్థిని గెలిపిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమైతుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిది సంవత్సరాలు ఏలాంటి అభివృద్ధి చేయలేదని తెలంగాణను దోచుకున్నారని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. కడియం శ్రీహరి ఎన్‌కౌంటర్ల సృష్టికర్త అని, బీజేపీ అభ్యర్థి విజయ రామారావుకు ఈ ప్రాంతం పై అవగాహన లేదని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, ఎంపీటీసి ఉషా రవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదే మహేందర్ రెడ్డి, యాదవ రెడ్డి మినుముల వెంకట్ రెడ్డి, కడారి రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తుంది... ఆరు గ్యారెంటీలు ఇస్తుంది...

జఫర్‌గడ్ : తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని స్టేషన్‌గన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర భీమా వ్యక్తం చేశారు. మండలంలోని తమ్మడపల్లి జీ, షాపెల్లి గ్రామాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే తనను గెలిపిస్తే, నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ధన బలంతో ఈ ఎన్నికల్లో గెలవాలనుకుంటున్న వారికి మీ ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. పదేళ్ల పాలనలో గ్రామాలను అభివృద్ధి చేయని టిఆర్‌ఎస్‌ని బొంద పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల మండల ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి, ఎంపీటీసీ సంధ్యా శ్రీనివాస్, మండలాధ్యక్షుడు నూకల ఐలయ్య, ఉప సర్పంచ్కలకోట అనిల్, ఉప సర్పంచ్ లతా యాదగిరి, తాటికాయల రాజేందర్, రాజ్ కుమార్, ఎంపీటీసీ మాదారపు రజిత యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుకు మాదిగలు సహకరించాలి

స్టేషన్‌ఘనపూర్ : రాజకీయంగా మాదిగల ఉనికిని చాటి సహకరించాలని నియోజకవర్గ దళిత నేతలు మంద ఆరోగ్యం, మాచర్ల రవీందర్, బొల్లేపాక రాజేష్, అనంతపురం కమలేష్ పిలుపు నిచ్చారు. చిల్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అస్థిత్వాన్ని కాపాడుకునే బాధ్యతగా కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు మద్దతుగా నిలిచి, చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. మాదిగలను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగపురం ఇందిరను గెలిపించుకునేందుకు మాదిగలంతా ఏకతాటిపైకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైస ఏలీయా, గాజుల సదానందం, ఎర్ర సంపత్, బైరపాక బాలస్వామి, వంశీ, రమేష్, గణేష్, రాకేష్, వెంకటస్వామి, ప్రశాంత్, మల్కాపూర్ రాజు, శ్రీను పాల్గొన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తా

- పల్లె పల్లెకు కాంగ్రెస్ యశస్విని రెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ గడప గడపకు యశస్వినిరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటిసారిగా మండల కేంద్రానికి రావడంతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 15 సంవత్సరాల ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలనలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి శూన్యమని ప్రజలు ఇప్పుడు ఎర్రబెల్లి దయాకర్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టేందుకు సంసిద్ధంగా, స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. ఏది ఏమైనా ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీ సాధించడం జరుగుతుందన్నారు. 10సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో హరిజన గిరిజన బతుకులు దరిద్రంగా తయారయ్యాయని, గిరిజన ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ అని, పాలకుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. నియోజకవర్గంలో దయాకర్ రావు చెంచాలను తయారు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం వారి భారతం పట్టక తప్పదన్నారు. ప్రజలను భయపెడుతూ పెన్షన్లురావు, కరెంటు రాదని ఓటమి భయంతో ప్రజలను తప్పుదోవ ప్రయత్నంలో ఈ టీఆర్ఎస్ పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ తాతగామంతా రాష్ట్రంతో పాటు పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్ నెమరుగముల ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు వెంగళరావు, మండలాధ్యక్షుడు సురేష్ నాయక్, జిల్లా నాయకులు సోమ నరసయ్య, యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు రవీందర్, ఎస్సీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ, పట్టణాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరికి చేనేత కార్మికుల మద్దతు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నెల్లుట్ల గ్రామంలో జెడ్పీటీసీ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి మద్దతుగా సోమవారం నెల్లుట్ల గ్రామానికి చెందిన చేనేత కార్మికులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కడియం శ్రీహరి గెలుపుకు మా వంతు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడిపెళ్ళి శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాడిపెల్లి రామలింగం, ఎనగందుల శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ, ఎనగంధుల బాలస్వామి, ఎనాగందుల సూర్యనారాయణ, దుస్స యాదగిరి, దుస్స కుమారస్వామి, దుస్సా పాపయ్య, ధుస్స ఆంజనేయులు, గాడిపెల్లి వెంకటేష్, జంజిరాల భాను తదితరులు ఉన్నారు.

సీపీఎం నుంచి బహిష్కరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పార్టీ క్రమశిక్షణ నిర్మాణాన్ని ఉల్లంఘించి, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన చిల్పూర్ మండలంలోని వెంకటాద్రిపేట గ్రామ ఎంపీటీసీ, సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎన్నకూస కుమార్‌ను సీపీఎం పార్టీ నుండి బహిష్కరించినట్లుఆపార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ సోమవారం విలేకరులకు తెలిపారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోటు పుస్తకాలు అందజేత



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుడు ఏల సోమసుందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాఠశాల విద్యార్థులందరికి స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఏల సుందర్ సేవలు అభినందనీయమని, ఆయన పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల రైతు కో-ఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, ఉపసర్పంచ్ తోటకూరి దశరథ, గ్రంథాలయ డైరెక్టర్ కారు పోతుల బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు, నాయకులు గోలి చిన్న ఉప్పల్‌రెడ్డి, బోందుగుల సోమయ్య, భాషిపాక అబ్బయ్య, చిలిపురం సోమయ్య, రెడ్డిరాజుల అబ్బసాయిలు, గోడిషాల నరసయ్య, గోడిశాల మల్లేష్, జోగు ఐలయ్య, జోగు ఐలుమల్లు,జక్కుల గంగరాజు,ఉప్పల రవి,శీల తిరుమలేష్, కారుపోతుల గిరి, జోగు సుదర్శన్, చింత పరుశరాములు, జోగు జానీ, కమాల్, సుభాన్, మదార్, మాలిన్, నాగన్న, హైదర్, జమాల్, యువజన నాయకులు సందీప్, యాకన్న, రాజు, సామ్రాట్, ప్రదీప్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భారత రాజ్యాంగంలో అంబేద్కర్ మనకు కల్పించిన ఓటు హక్కును ఏలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బిఎస్‌పి ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఆమోదించిన దినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ముఖ్యకార్యకర్తలతో మాట్లాడారు. రాజ్యాంగం మనకు కల్పించినటువంటి ఓటు అనే వజ్రాయుధాన్ని సరైన పద్ధతిలో సరైన వ్యక్తికి వేయాలని ఏలాంటి ప్రలోభాలకు అమ్ముడుపోకుండా వినియోగించుకోవాలని కోరారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల హక్కుల కోసం పాటుపడే ఇల్లందు నియోజకవర్గ బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి బాదావత్ ప్రతాప్ ఏనుగు గుర్తు మీద ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో పాండు, జీవన్, నవీన్, సంతోష్, వాక్య పాల్గొన్నారు.

కొబ్బరికాయలు అమ్ముటకు వేలం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో వేలిసిన స్వయాంభూ శ్రీ రామచంద్ర స్వామి దేవాలయం వద్ద కొబ్బరికాయ అమ్ముకొనుటకు డిసెంబర్ 4న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈఓ శేషు భారతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం పాటలో పాల్గొనే వారు దేవస్థానంకు ఏలాంటి బకాయిలు ఉండరాదు. వేలంలో పాల్గొను వారు 50వేల రూపాయలు ధరవాతు చెల్లించాలి. హెచ్చు పాటదారుడు డిపాజిట్‌కాక సంఘం సొమ్మును చెల్లించవలసి ఉంటుంది. ఈ కొబ్బరికాయలు అమ్ముకొనుటకు హక్కు పాట కాలం జనవరి 1, 2024 నుండి డిసెంబర్ 31, 2024 వరకు సంవత్సరం కాలం ఉంటుంది. వేలం పాట డిసెంబర్4న ఆలయం ఆవరణలో నిర్వహించుతున్నట్లు పేర్కొన్నారు.

వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు

నవతెలంగాణ-రఘునాథపల్లి

కార్తికపౌర్ణమి పురస్కరించుకొని సోమవారం రఘునాథపల్లి మండలంలోని వివిధ ఆలయాల్లో తెల్లవారుజామున ప్రజలు భక్తులు ప్రత్యేక పూజలు దీపాలంకరణ చేశారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామి వారికి కళ్యాణం, కుంకుమ,తులసి పూజ కార్తీక దీపాలు వెలిగించారు.ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా రేణుక దంపతుల నేపథ్యంలో భక్తులకు ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.ప్రతీసంవత్సరం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బోల్లం అజయ్ మణికంఠ దంపతులు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు పేర్నే ఉషా రవి దంపతులు, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, వ్యాపారవేత్తలు కూరెళ్ళ వేద కుమార్ గుప్తా, వినయ్ కుమార్, వైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి పుష్కర స్నానాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నవాబుపేట గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయం,జీడికల్ గ్రామంలో రెండో వ భద్రాద్రి గా ప్రసిద్ధి గాంచిన శ్రీ వీరాచల శ్రీ రామచంద్రస్వామి దేవాలయం కార్తీక పౌర్ణమి పండుగ ను పురస్కరించుకుని సోమవారం భక్తుల తో కిటకిటలాడుతున్నాయి. శ్రీ వీరాచల జిడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం గుట్ట పై ఉన్న జిడీ, పాల గుండం పుష్కర స్నానాలు చేసి మూలవిరాటు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయురాలు జలగం విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో సోమవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత నిచ్చింది. పాలకుర్తి పట్టణానికి చెందిన ఎస్సార్ టీ పాయింట్ యజమాని కాటబత్తిని సోమేశ్వర్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌కు 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందించడంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులు జలగం రాముతో పాటు చిన్నారులకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి జీడి హరీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఎన్డీ ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తును గెలిపించాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని పందిపంపుల గ్రామంలో ప్రదర్శన నిర్వహించి, డోర్ పోస్టర్లు వేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ఎన్నికల కన్వీనర్, సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నంద గిరి వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏరియా కమిటీ నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణలు మాట్లాడుతూ బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా సరికొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తూ ఓటర్లను అనేక ప్రలోభాలకుగురిచేస్తూ మందు, మాంసం, విందులతో ప్రజలను మోసం చేస్తూ మరొకసారి అధికారానికి వస్తే హామీలను అమలు జరుపుతామని అరిగిపోయిన రికార్డు లాగా పదేపదే చెప్తూ వస్తున్నారన్నారు. కాంగ్రెస్ కూడా వారికి అధికారాన్ని కట్టబెడితే ఆరు గ్యారెంటీలను అమలు జరుపుతామని ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ రెండు పార్టీల చరిత్ర ప్రజలకు తెలియంది కాదని, ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇస్తూ అధికారం కోసం ఎన్నిమోసపు మాటలైన చెప్పి అధికారంలోకి రావాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పచ్చి అవకాశవాద పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులను ఓడించాలని పిలుపు నిచ్చారు. భూస్వామ్య, పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ విప్లవ పార్టీల అభ్యర్థి అయినటువంటి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తును గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దున్నేవాడికే భూమి దక్కాలని, దోపిడి, పీడన అసమానతలు లేని నవ సమాజం కోసం పోరాడుతూ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి దోపిడి పీడన అణిచివేతనలను నిర్బంధాలను బూటకపు ఎన్‌కౌంటర్లనుఅధిగమించి, భూములను, హక్కులను ప్రజలకు సాధించిపెట్టిన విప్లవ పార్టీ అయినటువంటి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి ఆదివాసీ ముద్దుబిడ్డ గత మూడు పర్యాయాలు మాణిక్యరం సర్పంచ్‌గా పని చేస్తూ మచ్చలేని మనిషిగా నీతికి, నిజాయితీకి మారుపేరైన మోకాళ్ళ కృష్ణకుండ గుర్తును అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను, ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ళ జగ్గన్న, అవిరే నారాయణ, చందు వీరన్న, వాగబోయిన వెంకన్న, చింత వెంకన్న, మల్లెల రాములు, మూతి రాములమ్మ పాల్గొన్నారు.

జెండాలు మార్చే నాయకులకు బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-గార్ల



ఒక పార్టీలో గెలిచాక తమ స్వార్ధం అభివృద్ధి పేరుతో జెండాలు మార్చే రాజకీయ నాయకులకు ఓటు పోటుతో బుద్ధి చెప్పాలని న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు సాధినేని వెంకటేశ్వర రావు,అవునూరి మధు ఓటర్లను కోరారు. ఇల్లందు నియోజకవర్గ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని న్యూడెమోక్రసీ అధ్వర్యంలో సోమవారం పట్టణంలో రోడ్ షో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డి ఆధ్వర్యంలో లక్షలాదిఎకరాలు పోడు భూములు నరికించి ఆదివాసి గిరిజనులకు పోడు భూములు ఇప్పించామని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల హక్కుల కోసం, మౌలిక సదుపాయాల కొరకు ప్రభుత్వాలపై ఎన్నో ఉద్యమాలు చేసి విజయం సాధించి పేద ప్రజలకు అండదండగా ఉంటూ పోరాటాలు నిర్వహించిన ది న్యూడెమోక్రసీ పార్టీ అని అన్నారు. ఉద్యమ నేపథ్యం కలిగిన కృష్ణ మూడుసార్లు మాణిక్యారం సర్పంచిగా ఎన్నికై సుపరిపాలనా అందించిన మోకాళ్ల కృష్ణకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని మెయిన్ బజార్‌లో నిర్వహించిన రోడ్ షోలో ప్రచారరథం పై అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ ప్రజలకు అభివాదం తెలపగా అరుణోదయ సంస్కృతిక కళారూపాలు విశేషంగా ప్రజలను అలరించాయి.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు జె. సీతారామయ్య, బండారి ఐలయ్య, మండల నాయకులు జి సక్రు, గౌని భద్రయ్య,వీరభద్రం, సిహెచ్.గణేష్, కొండలరావు, బాబురావు, వీరన్న, రత్నారావు, వెంకన్న, మహేష్, మనోహర్, మాన్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల గారడీ తప్ప మరొకటి లేదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు తాను సహకరిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం చేసే ఎన్నికల గారడీ తప్ప మరొకటి లేదని జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి అన్నారు. సోమవారం మండలంలోని శివునిపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆనాడు ఓ మాట, ప్రస్తుతం ఓ మాట మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఓట్లకోసం వాడుకుంటున్నారని విమర్శించారు. మాదిగ బిడ్డననే అక్కసుతో విస్మరించి తన స్వగ్రామం తాటికొండ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని, ఎదిగిన ప్రజా ప్రతినిధులు అణగదొక్కాలని, అడుగడుగునా అవమానం పరుస్తూనే మాదిగల అస్తిత్వానికి సహకరిస్తానని కడియం మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. కేసీఆర్ దళితులను సీఎం చేస్తానని మోసం చేసి, ఉప ముఖ్యమంత్రిగా రాజయ్యకు పదవినిస్తే, గుంజుకుని ఉమ్మడి జిల్లా నాయకులైన కడియంకు ఇవ్వడంతో కేసీఆర్ వైఖరి అర్థమైందన్నారు. రెండో సారి అధికారం కోసం సీఎం పదవి ఆశతో మాదిగల ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. మంద కృష్ణ మాదిగను మోసం చేసిన సంగతిని గుర్తు చేశారు. రాజయ్యకు అసెంబ్లీ టిక్కెట్టు ఇవ్వకపోవడం బాధపడ్డామన్నారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ సమావేశంలో వర్గీకరణ కోసం మాట్లాడుతున్న కడియం టీడీపి హయాంలో మంత్రిగా ఉండి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. సోనియా, రాహుల్, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి దళితులను ఆదుకున్నారన్నారు. పదవిలో ఉంటే మధ్యంతర ఎన్నికలపుడు గెలిచి, ఒక్కరోజు కూడా ఈ నియోజక వర్గానికి రాలేదన్నారు. యువకులకు రాజకీయ అవకాశం ఇవ్వాలని అంటూనే విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గుర్రం దేవయ్య మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, సోమయ్య, మొగిలి, యాదగిరి, వెంకటయ్య, గుర్రం స్వరాజ్యం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వన్ కే రన్

నవతెలంగాణ-జనగామ



26నవంబర్ రాజ్యాంగదినోత్సవం సందర్భంగా మూవ్మెంట్-21 జనగామ జిల్లా డిస్ట్రిక్ట్ రెస్పాన్సిబుల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో వన్ కె నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద రాజ్యాంగ పీఠిక చదివి ప్రారంభించి నెహ్రూపార్క్ మీదుగా స్థానిక బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు వన్ కె రన్ నిర్వహించారు. ఈకార్యమానికి అభిషేక్ జోషి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రీతి దయాల్ ఎన్ఆర్సీ మెంబెర్ హాజరై మాట్లాడుతూ మన రాజ్యాంగంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు.ఈ రన్‌లో పాల్గొనడం ద్వారా మనము రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటామని చెప్పారు. మోవ్మెంట్-21 ఎస్సార్సీ మెంబర్ దీప్తి రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో కుల,మత, వర్గ, లింగ, వర్ణ విభేదాలు లేకుండా ప్రజలందరినీ గౌరవించడం, సోదరభావా న్ని, సౌభ్రాతృత్వాన్నీ పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకొని నడుస్తున్న సంస్థ మూవ్మెంట్-21 పీపుల్ అసోసియేషన్ అనిఅన్నారు. భారత రాజ్యాంగ ఆదర్శాలను,లక్ష్యాలను ప్రజలకు అవగాహన తీసుకరావడాని కోసం ప్రతి ఒక్కరు మూవ్మెంట్-21లో చేరి డిగ్నిఫైడ్ ఇండియాలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కవి పెట్లోజు సోమేశ్వరాచారి రాజ్యాంగం పీఠికను చదువగా అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.రన్‌లో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మూవ్మెంట్21 డిఆర్సీ మెం బెర్స్ సాయి కిరణ్, మహేష్, జి.కృష్ణ, సోమేశ్వరాచారి, సో మ నర్సింహాచారి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, డాక్టర్ మహేష్ కుమార్, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్,రత్నాకర్, మహేందర్, సతీష్ కుమార్, మేకల గిరి, అశోక్, నరేందర్ రెడ్డి, భాస్కర్, ఆశిష్, సదా నందం, సత్యం, రమేష్, ప్రవీణ్, హరీష్, మీరా, రిషిదర్, రోహిత్, భాస్కర్,సుశాంత్, కరాటే మాస్టర్ అబ్బాస్, వారి స్టూడెంట్స్ 1కె రన్‌లో పాల్గొన్నారు.

నోస్టాక్ బోర్డులతో వైన్ షాపులు..

నవతెలంగాణ-బచ్చన్నపేట



2023 ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ నిబంధన మేరకు ఈరోజు సాయంత్రం ఐదు గంటల నుండి మందు షాపులు బంద్ అని వారం నుండి ప్రచారంలో ఉంది. ఇదే అదనుగా భావించిన వైన్స్ యజమానులు ఒక రోజు ముందు నుంచే మండలంలో నో స్టాక్ బోర్డు తగిలించారు. దీంతో మద్యం ప్రియులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి మండలంలో నెలకొంది. బెల్ట్ షాపులలో మాత్రం మద్యం అధిక ధరలకు అందుబాటులో ఉండడం కొసమెరుపు.

నవతెలంగాణ
హనుమకొండ
12
మంగళవారం నవంబర్ 28, 2023 www.navatelangana.com

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-నడికుడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో చోటు లేదని, డిసెంబర్ 3 వ తేదీన ప్రజల తీర్పు బయటకు వస్తుందని, ప్రజలు అభివృద్ధి వైపు ఉంటారనిన్నారు. పార్టీ లో చేరిన వారు కోడేపాక సదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కోడేపాక శ్రీధర్, కోడేపాక కిషన్‌లు చేరారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పార్టీల మేనిఫెస్టోలను తీవ్రంగా ఖండిస్తున్నాం

తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాల ఫ్రంట్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణలో పనిచేస్తున్న సుమారు 1.20 లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ మేనిఫెస్టోలలో చేర్చకపోవడాన్ని తెలంగాణ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘాల ఫ్రంట్ కన్వీనర్ జె కష్టారెడ్డి, కో కన్వీనర్లు మారేపల్లి సుధాకర్ టీ రాజశేఖర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం వారు ఇక్కడ మాట్లాడుతూ రాష్ట్రంలో 1.20 లక్షల మంది గత 20 ఏళ్లుగా ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు. 2019 జరిగిన ఎన్నికల మేనిఫెస్టోలలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి వారికి న్యాయం చేస్తామని వారి మేనిఫెస్టోలలో పెట్టారని కానీ ఇప్పుడు ప్రధాన పార్టీలు తమ మేనిఫెస్టోలలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల గురించి ఎలాంటి హామీ ఇవ్వకపోవడాన్ని ఉద్యోగులందర్నీ నిరాశకు గురిచేసిందని నవంబర్ 28 మంగళవారం సాయంత్రం 5గంటల లోపు హామీ ఇవ్వని పక్షంలో ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెబుతామన్నారు.

ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలి : ఎంపీపీ



నవతెలంగాణ-శాయంపేట

ఈ నెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భూపాల పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతి సింగారంలో ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలని కోరుతూ సోమవారం స్థానిక సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డితో కలిసి ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోడల్ ఈవీఎంతో ఓటు ఎలా వేయాలో ప్రజలకు వివరించారు. గంగిరేణి గూడెం గ్రామంలో వైస్ఎంపీపీ రామిశెట్టి లతాలక్ష్మారెడ్డి, సర్పంచ్ శానం మంజుల పరమేష్, కొప్పుల గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నేతలు ముమ్మరప్రచారాలు నిర్వహించారు.

సంతలో సదేమియా..
తై బజార్‌లో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో ప్రతి సోమవారం నిర్వహించే తై బజార్ లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కూరగాయల సంతలో కూరగాయలు విక్రయించే వర్తకులు, రైతులను, కొనుగోలు చేసేందుకు వచ్చిన మహిళలను, గ్రామస్తులను బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, ఉప సర్పంచ్ సరోజన మల్లయ్య, నాయకులు పసుల ప్రవీణ్, చిట్టిరెడ్డి జయపాల్ రెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి, సాంబరాజు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు న్యాయం

- కాంగ్రెస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర సత్యనారాయణ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఇద్దరు మాజీ సర్పంచ్‌లతో పాటు, వార్డు సభ్యులు, నాయకులు 25 మంది సోమవారం టీపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ సర్పంచులు జన గాని మంజుల సత్యనారాయణ, మంద రాజయ్య ఉప సర్పంచ్ కటకం రాజకు మార్, 6వ వార్డు సభ్యులు గాజర్ల రమ సదయ్య తో పాటు 25 మంది కార్య కర్తలు జీఎస్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈనెల 30న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలందరూ సైనికు ల్లా పనిచేసి భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, చల్లా చక్రపాణి, పరకాల ఏ ఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, బాసానిశంకర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రూ.1.88 లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట

ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1.88 లక్షల నగదును నగదును సీజ్‌చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు సీఐ మల్లేష్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం పరకాల-హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట స్టేజి వద్ద ఆదివారం రాత్రి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పరకాల రూరల్ సిఐ మల్లేష్ ఎస్సై దేవేందర్, బీఎస్ఎఫ్ బలగాల తో వాహన తనిఖీలు చేస్తుండగా ములుగు జిల్లా మల్లంపల్లికి చెందిన చీకటి హేమంత్ పరకాల నుండి మల్లంపల్లి వైపు టాటా ఏసీ గూడ్స్ వాహనంలో వెళుతుం డగా వాహన తలఖీల్లో ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా ఎలాంటి పత్రాలు లేకుండా రూ. 1.88లక్షల నగదు లభ్యమైంది. నగదును సీజ్ చేసి భూపాలపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు సిఐ మల్లేష్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గంగిరేణిగూడెంకు చెందిన మాలోతు సాల్కమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా సోమవారం వైస్ ఎంపీపీ రామ్‌శెట్టి లతాలక్ష్మారెడ్డి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేలనగదు అందించారు. ఆమె వెంట స్థానిక సర్పంచ్ శానం మంజుల పరమేశ్వర్, ఉపసర్పంచ్ పెరుమాండ్ల కుమారస్వామి, వార్డు సభ్యులు బానోతు శోభన్, గండి రాజయ్య గండిచేరాలు, శ్రీపతి అశోక్, పోతు రమేష్, శానం కుమారస్వామి, నరేష్, జాలిగపు అశోక్, రాజు, సుమన్, విజయ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వంద సీట్లు గెలవడం ఖాయం : దాస్యం







నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలవడం ఖా యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం 60వ డివిజన్‌లోనిర్వహించిన ప్రచారం లో ఆయన మాట్లాడుతూ ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమ మే ఎజెండాగా పనిచేస్తున్నటువంటి కెసిఆర్ ప్రభుత్వాన్ని బిఆర్ ఎస్ పార్టీని చూసి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కేసీఆ ర్ భరోసా ద్వారా అనేక బృహత్తర కార్యక్రమాలకు రూపక ల్పన చే యడం జరిగిందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో రూ.5వేల కోట్ల నిధులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. జంక్షన్ల అభివృద్ధి, కాళోజి కళాక్షేత్రం, 66 కాలనీల్లో 66 పార్కుల ను నిర్మించడం జరిగిందన్నారు. పట్టణ సుందరీకరణ, నాలాల అభివృద్ధిపనులు కూడా చేశామన్నారు. ఇలా అనేక అభివృద్ధి పను లు చేసిన బీఆర్ఎస్‌ను అందరూ ఆదరించి, భారీ మెజారిటీతో గెలిపించా లన్నా రు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ కేశ బోయిన అరుణ శ్రవణ్ కుమార్,నాయకులు వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ అభ్యర్థి దాస్యంను గెలిపించాలని ఇంటింటా ప్రచారం

హనుమకొండ చౌరస్తా : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 9, 54వ డివిజన్‌లలో దాస్యం వినయ్ భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలపించాలని కోరుతూ ఆయన సతీమణి దాస్యం రేవతి భాస్కర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా నాయకుడు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేటువంటి నాయకుడు, ప్రజా సమస్యల పైన అవగాహన ఉన్న నాయకుడు దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్య క్రమంలో స్థానిక కార్పొరేటర్లు చీకటి ఆనంద్ శారద, గుంటి రజిత శ్రీనివాస్, సీనియర్ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ మద్దతు

హనుమకొండ :వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్, త్రిచక్ర పొదుపు సొసైటీ లిమిటెడ్ పూర్తి మద్దతు ప్రకటించాయి. సోమవారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దేవర మల్లేశం, త్రి చక్ర సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు ఇసంపల్లి సంజీవ విలేకరుల సమావేశంలో మాట్లా డారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్‌రెడ్డి, గుండా రమేష్, పసుల యాదగిరి, హరిచంద్ర నాయక్ పసునూరి బాబు, మడికొండ బాబు, పిట్ట ప్రకాష్, కలకోట్ల జయరాం, జిలకర స్వామి, చీకటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేయింటింగ్ వర్కర్స్ యూనియన్ మద్దతు

కాజీపేట : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు కాజీపేట పెయి ంటర్స్ అసోసియేషన్, యూనియన్ అధ్యక్షులు గబ్బెట ఎల్లేష్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 47, 62, 63 డివిజన్ పరిధిలోని రెండు వందలకు పైగా పెయింటింగ్ కార్మికుల కుటుంబాలు సోమవారం కాజీపేట మీడియా పాయింట్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కనకం శివకుమార్, కోశాధికారి షేక్ జలీల్ అహ్మద్, సభ్యులు బస్కే రాజు, రాజ్ కుమార్, లక్ష్మణ్, భిక్షపతి, లాజర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘాల జేఏసీ మద్దతు

కాజీపేట్ గౌడ సంఘాల జేఏసీ సమావేశం సోమవారం సామిడి నందు బొల్లపల్లి యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేయగ గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దాస్యం వినయ్ భాస్కర్ కి గౌడ సంఘాల జేఏసీ పూర్తి మద్దత్తు ఇస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమములో గౌడ సంఘాల జేఏసీ అడ్వైజర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జిల్లా నాయకులు గౌని సాంబయ్య గౌడ్, మోడం సురేందర్ గౌడ్ ,తాడేపల్లి శ్యాంసుందర్, మారగోని విజేందర్ గౌడ్, గిరగాని హరిప్రసాద్, నాగపూరి విజయ, గడ్డం సంపత్ గౌడ్, జనగాం రమేష్ గౌడ్, పిల్లల సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార తనిఖీల్లో జిల్లా నియంత్రణ అధికారులు విఫలం

- నిబంధనలకు విరుద్ధంగా హోటళ్ల నిర్వాహణ
- పాచిపోయిన ఆహార పదార్థాల విక్రయాలు
- వినియోగదారులే లక్ష్యంగా దోపిడి
- ఇబ్బందులు పడుతున్న బాధితులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆహార తనిఖీల్లో ఆహార జిల్లా ఆహార నియంత్రణ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా హోటళ్ల నిర్వహణ కొనసాగుతున్నా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారుల వెంట ఉన్న హోటళ్ల నిర్వాహకులు శుచి, శుభ్రత లేని, కుళ్లిపోయిన ఆహార పదార్థాల విక్రయాలకు పాల్పడుతున్నా సంబంధిత అధికారులు నిద్రమత్తులో ఉండి చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నెలవారి మామూళ్లకు కక్కుర్తిపడి ప్రజారోగ్య పరిరక్షణకు తూట్లు పొడుస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారని పలువురు బాదితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లా ములుగు ఘన్‌పూర్ మండలం గాంధీనగర్ క్రాస్ రోడ్డు వద్ద ఓ హోటల్‌లో కస్టమర్లకు హోటల్ నిర్వాహకురాలికి మధ్య జరిగిన వివాదంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. భూపాలపల్లి జిల్లా ఇద్రనగర్ క్రాసు రోడ్డు వద్ద ఉన్న హోటల్ నిర్వాహకులు శుచి, శుభ్రత లేని, పాచిపోయిన ఆహార పదార్థాలు విక్రయిస్తూ కస్టమర్లు అనారోగ్యానికి గురై ప్రాణాపాయ పరిస్థితి నెలకొందని పలువురు వినియోగదారులుఉ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే పొద్దటి నుంచి అందరు తింటున్నారు.. మీరే అంటున్నారని చల్లారిన తరువాత తింటే ఇలానే ఉంటుందని సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కొంత మంది కస్టమర్లు హోటల్ యజమానిని చీదరించుకొని తినకుండానే వెళ్లిపోతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత హోటల్ యజమాని చూస్తూ ఊరుకుంటుందే కాని కస్టమర్లే హోటల్ ఎదుగుదలకు ఉపయోగపడతారని, కస్టమర్లకు మంచి ఆహారం ఇస్తే విక్రయాలు పెరుగుతాయన్న కనీస పరిజ్ఞానం లేకుండా లాభార్జనే ధ్యేయంగా విషతుల్యమైన ఆహార విక్రయాలకు పాల్పడడం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ హోటల్‌పై ఆహార నియంత్రణ అధికారులు తనిఖీలు చేపట్టి కుళ్లిపోయిన, శుచీ,శుభ్రత లేని ఆహార పదార్థాల విక్రయాలను అడ్డుకొని హోటల్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అరూరి పాలనలో అన్నీ అవినీతి కథలే : కేఆర్.నాగరాజు





నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండు దశాబ్దాల కాలం కొనసాగిన ఆరూరి రమేష్ పాలనలో అన్ని అవినీతి కథలేనని, అధికార బలంతోనే కబ్జాలకు పాల్పడుతూ వేల కోట్లకు పడగలెత్తారని కాంట్రాక్టు కమిషన్ల ఎమ్మెల్యే మనకు అవసరమా అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి, చింతగట్టు గ్రామాలలో సోమవారం ప్రజాదీవేన యాత్ర జరిగింది. ఈసందర్భంగా ఆయా గ్రామాల డివిజన్‌ల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. డప్పు చప్పుళ్లతో, కళాకారుల ఆటపాటతో సాగిన ఈ యాత్రలో కేఆర్.నాగరాజుకు బారీ గజమాల వేసి మంగళహారతులతో స్వాగతం పలికారు. ముందుగా హసన్‌పర్తి పాతమార్కెట్ వీధి శ్రీరాజ రాజేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో నిర్వహించిన ప్రజాదీవన యాత్ర రోడ్‌షోలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అరూరి రమేష్ ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఆయన ప్రజా సమస్యలకంటే తన స్వంత ఆస్తులను పెంచుకునేందుకే అధికారాన్ని ఉపయోగించుకున్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేగా తాను ఏనాడు ప్రజలకు చేరువకాలేదని తన కాంట్రాక్టు కమిషన్‌ల కోసం, పనుల కోసమే ఎమ్మెల్యే అవతారమెత్తి ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. ప్రజాశీర్వాదంతో కాంగ్రెస్ రాజ్యం తీసుకొద్దామని, అభివద్ధిని సాధించుకుందామన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే ఆరూరి చేసిన దోపిడీలు, అక్రమాలు, కబ్జాలపై స్వాహా చేసిన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని జైలుకు పంపిస్తానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ చేసిన అక్రమాలను గుర్తు పెట్టుకొని ఈనెల 30న కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల్లో గెలిపిస్తే ఈనియోజకవర్గ అభివృద్ధిలో పాలేరుగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమ్మిండ్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎల్‌బిసి వెంకన్న, పెంబర్తి సర్పంచ్ జోరుక పూల, నాయకులు కనపర్తి కిరణ్, గొర్రె కిరణ్, నన్నెంశెట్టి స్వామి, ఆరెల్లి వెంకటస్వామి, బల్సుకూరి శ్రీనివాస్, సాయిని రామరాజు, జన్ను రవీందర్, పుల్ల రవీందర్, పోతరాజు ప్రభాకర్, మోడెం శ్రీను, మాజీ సర్పంచ్ రాజ మల్లమ్మ, బుల్లెమ్మతో పాటు హసన్‌పర్తి మండల సీనియర్ నాయకులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, కిసాన్ సెల్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మడిపల్లి మాజీ ప్రజాప్రతినిధులు

మండలంలోని మడిపల్లికి చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్ర తినిధులు సర్పంచ్ సుమ లతవి జయ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ కాందారి భాగ్యక్రిష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ కందికొండ అనితరాజుకుమార్, యూత్‌నాయకులు చిలువేరు సాయిక్రిష్ణలకు కేఆర్.నాగరాజు పార్టీ కండువా కప్పిస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల మహేంద ర్, వార్డు మెంబర్ జంపాల రమేష్, ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు చిలువేరు రమేష్, సీతానాగారం మాజీ సర్పంచ్ దావ రవి, సీతంపేట మాజీ సర్పంచ్ చిర్ర తిరుపతిగౌడ్, జక్కుల గణేష్, కాంత్, పవన్, కౌశిక్, చిన్నలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సిద్ధాంతం పాతర...

- గాంధీ నోటు జాతర
- నేటి వ్యవస్థలో బానిసగా ఓటరన్న



నవతెలంగాణ-రాయపర్తి

ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకునే విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అనే సిద్ధాంతం కనుమరుగవుతుంది. ఎన్నికలో కావాల్సింది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సిద్ధాంతం కాదు గాంధీ బొమ్మ నోటు అంటూ ప్రజాస్వామ్య వ్యవస్థను పాతర పెడుతున్నారు నేటి రాజకీయ నాయకులు. అతి చేరువలో ఉన్న అసెంబ్లీ ఎన్నికల్లో నోట్ల జాతర మొదలు కానుంది. సమాజంలో ప్రతి ఒక్కరు సమానులే స్వతంత్ర దేశంలో అందరికీ రాజకీయ స్వేచ్ఛ, సమానత్వం హక్కులు ఉన్నాయి అని రాజ్యాంగం తెలిపి సామాన్యుడి చేతికి వజ్రాయుధం వంటి ఓటు హక్కును కల్పిస్తే లిక్కర్‌సీసాకు, కడక్ నోటుకు అమ్ముకుంటున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న రాజకీయ నాయకులు ప్రలోభాలకు గురిచేస్తూ ఓటరును బానిస చేసుకుంటున్నారు. ప్రజాస్వామ్యన్ని కుని చేస్తున్నది రాజకీయ నాయకులే కాదు నాయకుల కింద కీళ్ళ బొమ్మలుగా ఉండే వారు కూడా ఇందులో ముఖ్య వ్యక్తులే అంటున్నారు సామాజిక కార్యకర్తలు. చోట లీడర్లు ఖద్దర్ చొక్క, కారు, పలుకుబడి కోసం నాయకుల కింద గ్రామ సింహాలుగా ఉండడమే కాకుండా ప్రజలను, చుట్టూ ఉండే వారిని కూడా ఎన్నికల తాయిలాలతో ఓటును అమ్ముకునేల ప్రలోభలకు గురిచేస్తూ సామాన్య ప్రజలను సైతం ఓటు విక్రయ మూరు?నిగా తయారు చేస్తున్నారు. అనేది నిప్పులాటినిజం. చోట లీడర్లు పబ్బం గడుపుకోవడానికి ఎన్నికల వేళ ఓట్ల తాయిలాలతో ప్రజల స్వేచ్ఛను హరిస్తున్నారు. ఓటు అమ్ముకుని కాలం వెలదీసే వారికి సొంత బావ ప్రకటన, వ్యక్తుత్వం,స్వాతంత్రం ఉండదు అనేది వాస్తవం. అంటరాని వాని కన్నా ఓటును అమ్ముకుని బానిసగా ఉండటమే హీనం అనేది ప్రతి ఒక్క ఓటరు తెలుసుకోవాలి అంటున్నారు సామాజిక కార్యకర్తలు.

ప్రభుత్వ యంత్రాంగం ఓటు చైతన్య కార్యక్రమాలను పూర్తిగా మర్చిపోవడం శోచనీయం. జిల్లా అధికారులు మండల అధికారులకు ఓటు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వారు ఒకటి లేదా రెండు కార్యక్రమాలు చేపట్టకముందే మా పని అయిపోంది అంటు చేతులు దులుపుకున్నారు. నిరక్షరాస్యులకు, ప్రజలకు, యువతకు పూర్తిస్థాయిలో ఓటుకు ఉన్న విలువ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలు, పాలకులు ఎంచుకునే విధానాన్ని చెప్పడంలో జిల్లా అధికారుల దగ్గర నుండి మండల అధికారుల వరకు పూర్తిగా విఫలం అయ్యారు అనేది నగ్న సత్యంగా కనిపిస్తుంది. ప్రకతి విపత్తు వచ్చే ముందు ప్రభుత్వం ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లే ఎన్నికలకు ముందు ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని, ఓటు హక్కుకు ఉన్న ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తూ ప్రజాస్వామ్య దేశాన్ని కాపాడడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి అని సీనియర్ సిటిజన్స్ అంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాలకుర్తి నియోజకవర్గంలో రోజుకో కొత్త రకం ఓట్లు దోపిడీ తెరపైకి వస్తుంది. కొంతమంది నాయకులు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని చేసి ముక్క, చుక్క అంటూ దావత్ లు ఏర్పాటు చేసి మరుసటి రోజే పార్టీ కండువా కప్పి పార్టీ మారుస్తున్నారు. ఎల్లలు దాటి వచ్చిన నాయకులు విలువలు లేని రాజకీయం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఒక సర్పంచో, ఎంపీటీసీనో గ్రామస్థాయి కార్యకర్తనో గాంధీ బొమ్మ నోట్ల కోసం పార్టీ మారినంత సులువుగా గ్రామాల్లో ఓటర్లు తీసుకున్న పథకాలను, చేసిన అభివద్ధిని మర్చి కొత్త రకం నాయకుల వైపు మొగ్గు చూపడం లేదు అనేది ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ప్రభుత్వం ఓటరు చైతన్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో చేపట్టలేదు అనేది నిజం అంటున్నారు ప్రజలు. ఇప్పటికైనా ప్రభుత్వ యాత్రాగం ఓటు హక్కుకు ఉన్న ప్రాముఖ్యతను, ప్రాధాన్యత గురించి తెలిపి ఓటర్లను చైతన్యవంతులను చేయాలని మేధావులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

ధనస్వామ్యాన్ని బద్దలుకొట్టి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి

- నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే!
- జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్‌నాథ్

నవతెలంగాణ-హన్మకొండ

ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే - మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్‌నాథ్ అన్నారు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిపోయిన ఇలాంటి వికత వ్యవస్థ కోసమా గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ వంటి మహనీయులు జీవితాలు అర్పించింది అని ఆయన ప్రశ్నించారు. ధనిక నాయకులు ఒక్కో నియోజకవర్గంలో గెలుపుకోసం కోట్లకు కోట్లు డబ్బుని ఎరగా వేస్తుంటే, సామాన్యులు పోటీ చేసే దిశగా కన్నెత్తి చూసే పరిస్థితి లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం హన్మకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి-ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్లను జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్, జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల, జైభారత్ బీసీ పోరాట వేదిక సభ్యులు సాంబశివరావు లతో కలిసి ఆవిష్కరించారు. జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల మాట్లాడుతూ



ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని ప్రశ్నిస్తూ, నిలువరిస్తూ జైభారత్ గత పదిహేనేళ్లుగా జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ద్వారా విస్తతమైన ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తోందని అన్నారు.

నోటుకి ఐదేళ్ల భవిష్యత్తుని అమ్మిన మనిషి శవంతో సమానం - నాయకులు పోస్తున్న మద్యానికీ, పడేస్తున్న నోటుకీ ఓటుని అమ్ముకుంటున్నందుకు సిగ్గులేదా అని ఓటర్లని పదునుగా ప్రశ్నిస్తూ లక్షలాది పోస్టర్లద్వారా, ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఓటర్లను జైభారత్ జాగతం చేస్తుందని అన్నారు.

13
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

ఘనంగా మార్నేని జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్రావు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉప్పరపల్లి క్రాస్ వద్ద ఉన్న కళ్యాణ లక్ష్మి గార్డెన్స్ లో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావుని వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి , కౌన్సిలర్ తోటకూరి రాజమణి, కోఆప్షన్స్ సభ్యులు అన్వర్, నాయకులు గుజ్జు వీర రాఘవరావు, పట్టణ బిఆర్ఎస్ సోషల్ మీడియా కమిటీ అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ లు కలిసి శాలువా తో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిశారు.

జర్నలిస్ట్ రవీంద్రచారి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-రాయపర్తి

మండలకేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వల బోజు రవీంద్రాచారి ఇటీవల గుండెపోటుతో మృతి చెంద గా సోమవారం జర్నలిస్టు పరపతి సంఘం ప్రతినిధులు రవీంద్రాచారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మచ్చసమ్మయ్య, ఉమేందర్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే జర్నలిస్ట్ ఆకాల మరణం చెందడం బాధాకరమన్నారు. కులవత్తిని కాపాడుకుంటూ జర్నలిజం వృత్తిని ప్రవత్తిగా చేసుకొని బాధిత కుటుంబాల కష్టాలను వెలికి తీయడం లో ముందుండే వ్యక్తి చూస్తుండగానే కనుమరుగుకావడం బాధాకరం అన్నారు.జర్నలిస్ట్ రవీంద్రాచారి కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పరామర్శించినవారిలో తాళ్లపెల్లి రమేష్, రఘు మాధవ్, అప్సర్ పాషా, బొమ్మెర యాదగిరి, కిరణ్ కుమార్ రెడ్డి, మాచర్ల పరమేశ్వర్, మచ్చ రాజు, ప్రసాద్ రావు, ఐత మల్లేష్, గారె సందీప్, శ్రీకాంత్, నాగరాజు తదితరులు ఉన్నారు.

రాష్ట్రాభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రాభివద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని ఏనుగల్లు 240 బూత్‌లో సోమవారం స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచిన 6 గ్యారెంటీలను బూత్ కన్వీనర్ మాసాని భాస్కర్ ఆధ్వర్యంలో విస్తతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాంకాల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దబ్బేట నర్సయ్య, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, ఎస్టీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు భాస్కర్, మండల సీనియర్ నాయకులు మాసాని యకూబ్, జిల్లా కనకయ్య మాసాని బిక్షపతి, తాళ్ల రమేష్, బోట్ల కనకరాజు, మాసాని సాంబయ్య మాసాని భాస్కర్, వశిపాక ప్రభాకర్, బోట్ల కుమార్, నరకుడు కుమారస్వామి, మాసాని సుధాకర్, మాసాని వేణు తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలం లోని హత్యా తండా, టూక్యా తండా, బూర్గుమల్ల, కల్లెడ,చింత నెక్కొండ గ్రామాలలో గడప గడపకు వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

పాడే మోసి, కంటతడి పెట్టిన ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు ముక్కెర సతీష్ వర్మ (36) సోమవారం ఉదయం గుండెపోటుతో మతి చెందారు. సతీష్ మరణ వార్త తెలిసిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మొగిలిచర్ల చేరుకొని సతీష్ పార్థివదేహాన్ని చూసి కంటతడి పెట్టారు. సతీష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాను అత్యంత అభిమానించే సతీష్ మతి చెందడాన్ని తాను నమ్మలేకపోతున్నానని, ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కోరుకుంటున్నానని ధర్మారెడ్డి అన్నారు. సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దని తాను అండగాఉంటానని ధైర్యం చెప్పారు. అనంతరం సతీష్ అంతిమ యాత్రలో ధర్మారెడ్డి పాల్గొని పాడే మోసారు.

సతీష్‌కు నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

అరూరిని లక్ష మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా వర్ధన్నపేట బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌ను లక్ష మెజార్టీ లక్ష్యంగా చేసుకుని గెలిపించాలని మాజీ జడ్పిటిసి లునావత్ పంతులునాయక్ కోరారు. మండలంలోని అన్నారం షరీఫ్ పరిధిలోని పెద్దతండాలో సోమవా రం అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ లక్ష మెజార్టీ తో గెలిపించాలని తెలిపారు. అనంతరం వారు నేరుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్నారం పెద్ద తండా సర్పంచ్ గణేష్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు భూక్య రవి, ఎస్టీ సెల్ కన్వీనర్ భూక్య సాంబయ్య నాయక్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, భూక్య గణేష్, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మంగ్యతండాలో నేతావత్ ఈర్య నాయక్ ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. అలాగే అన్నారం షరీఫ్‌లో మాజీ సర్పంచ్ జడల పద్మావతి స్థానిక మహిళా నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గుగులోతుతండాలో తక్కల పెల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డాక్టర్ లింగమూర్తి, గోరుగుట్టతండా సర్పంచ్ వెంకన్న నాయక్, రమేష్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ జవాన్ల కవాతు



నవతెలంగాణ-ఖానాపురం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం హైవే 365 రోడ్డు మీద బిఎస్ఎఫ్ జవాన్లు ఎస్సై మాధవ్ ఆధ్వర్యంలో మంగళ వారిపేట వరకు కవా తు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా విని యోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు సహకరించి ఎలాంటి అవాంఛనీ య ఘటనలు జరగకుండా తోడ్పడాలని అన్నారు. ఎస్ఐ వెంట సివిల్ పోలీస్, బీఎస్ఎఫ్ బెటాలియన్ సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం ఎల్‌బీ కళాశాలలోని ఆడిటోరియంలో ఆర్‌ఓలు షేక్‌రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీవాఖేడే,కృష్ణవేణిలతో కలసి సెక్టోరల్ అధికారులకు ఎన్ని కల పోలింగ్ ప్రక్రి యపై కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ సామగ్రి, పోలింగ్‌కు ముందు, త ర్వాత, డిస్ట్రిబ్యూటర్, రిసెప్షన్ సెంటర్లలో చేయాల్సిన, చేయకూడని, చెక్‌లిస్ట్, హ్యాండ్‌బుక్‌లు పంపిణీ చేశామన్నా రు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికా రుల భూమిక చాలా ముఖ్యమని అన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ స్టేషన్లపై పూర్తిఅవగాహన కలిగి ఉండాలన్నారు. కనీసం మూడు సార్లు ప్రతి పోలింగ్‌స్టేషన్ వెళ్లి మౌలిక సదుపాయాలు చూసుకోవాలన్నారు. తమతమ పరిధిలోని ప్రతి పోలింగ్‌స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్, పోలింగ్‌స్టేషన్ నంబర్, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి కనీసవసతుల కల్పన విద్యుత్తు, మం చినీటి, ఫర్నిచర్, టాయిలెట్స్, పోలింగ్ స్టేషన్‌లలో సైనేజ్‌లు, వీల్ చైర్లు మంగళవారం సాయంత్రంకల్లా కల్పనఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, భోజన ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులదన్నారు. ప్రతిసెక్టోరల్ అధికారికి 10 నుండి15 పోలింగ్ స్టేషన్లు కేటాయించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీసవసతులు ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు.

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ల లో ఎలాంటి రాత లు ఉండకూ డదని, 100 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎలాంటి పోస్టర్లు, సామగ్రి ఉండకుండా పర్యవేక్షించు కోవాలన్నారు. డిస్ట్రిబ్యూ టర్ సెంటర్‌లో సెక్టార్‌కు చెందిన పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ అధికారులకు సామగ్రి పంపిణీ, సెక్యూర్టీతో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు జరిగి కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరాలని తెలిపారు.పోలింగ్‌రోజు 30న ఉదయం 4 గంటలకు ఈవీఎం, వీవీప్యాట్‌లు ఆయా పోలింగ్ స్టేషన్లకు చేరాలని, ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ ప్రారంభం కావాలని తెలిపారు.మాస్టర్ శిక్షకులు కృష్ణారెడ్డి ఎన్నికల ప్రక్రియపై, పోలింగ్‌కు ముందు, పోలింగ్ సందర్భంలో, పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెక్టోరల్ అధి కారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు డీఆర్డీఓ సంపత్‌రావు, వాసంతి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేదం : కలెక్టర్

హసన్‌పర్తి : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల సమయానికి ముందు 48 గంటల సైలెన్స్ పీరియడ్‌లో ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్‌లను ప్రసారం చేయడం నిషేధం అని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో పోలింగ్‌కు ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్‌లో రాజకీయపరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపరాదని తెలిపారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు 48 గంటల ముందు అనగా నవంబర్ 28వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 30 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సైలెన్స్ పీరియడ్‌లో రాజకీయపరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ ప్రసారాలను ఎన్నికల కమిషన్ నిలుపుదల చేయవలసిందిగా ఆదేశించిందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోటీలో అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా అభ్యంతరకరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపరాదని తెలిపారు.

అభ్యంతరమైన ఎస్ఎంఎస్‌లను పంపినట్లయితే వారిపై విచారణ జరిపి భారత శిక్ష స్మృతి (ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తన నియమావళి 1961 ప్రకారం పంపిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఎంఎస్‌లు పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

48 గంటల నిశ్శబ్ద వ్యవధిలో రాజకీయ స్వభావం గల ఎస్ఎంఎస్ ప్రచారాలను నిషేధించాలని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఈ ఆదేశాలపై అప్రమత్తంగా ఉంటూ నిశ్శబ్ద సమయంలో పోలింగ్ ముగిసేంతవరకు సంక్షిప్త సందేశాలను పంపరాదని పేర్కొన్నారు.

హోరాహోరీ... విజయంపైనే గురి

- తటస్తుల ఓట్లపై ప్రధాన పార్టీల దృష్టి
- ఓటర్ల కరుణకు చివరి ప్రయత్నాలు
- తూర్పులో నిశ్శబ్దంగా ఓటర్లు

నవతెలంగాణ-వరంగల్

శాసనసభ ఎన్నికల ను పురస్కరించుకొని వరం గల్ తూర్పు నియోజకవర్గం లో వివిధ ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారం తారస్థాయికి చేరింది. బీఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తించాయి. ప్రత్యర్థుల ఆరోపణలు, నాయకుల కొనుగోలులు, ఓటర్లకు ప్రలోభాలు, సభలు, సమావేశాలు, కార్నర్ మీటింగ్స్, రోడ్‌షో, బైక్‌ర్యాలీలు, ఇంటింటా సందర్శనతో సాగిన ప్రచారం మంగళవారం సాయంత్రం 5గంటలలోపు ముగియనుంది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పుడు ఓటర్లను తమ వైపు తిప్పుకోవడం పోలింగ్ బూత్‌కు వచ్చి ఓట్లు వేసుకొనే ఏర్పాట్లలో నిమగ్నమ య్యాయి. ప్రచారం ముగింపురోజున బీ ఆర్ఎస్ తరపున ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వరంగల్ తూర్పు నియోజకవర్గం లో బహి రంగ సభ నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కార్నర్ మీటింగ్, బీజేపీ కేంద్రమంత్రి అమిత్‌షా బహిరంగ సభలు నిర్వహించారు. 230 పోలింగ్ కేంద్రాలు, మొత్తం ఓటర్లు 2,46,282 మంది ఓటర్లు రాజకీయ పార్టీల భవిష్యత్తులను తేల్చనున్నారు. ఇక్కడ ఎలాగైనా గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ పూర్తిగా



కేంద్రీకరించి పని చేయగా తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు బీజేపీ పోరాడింది. మొత్తం 27 మంది అభ్యర్థులు బరిలో ఉండగా ప్రధాన పార్టీలు గట్టి ప్రచారం చేశాయి. డీఎస్పీ నుండి అభ్యర్థి ని నిలబెట్టి గట్టి ప్రచారం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు కాలినడకన ప్రచారం ముమ్మరం చేశారు.

నిశ్శబ్దంగా తూర్పు ఓటర్లు ....

పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్ది ఓటర్లు గోప్యత పాటిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఫలానా పార్టీ అయితే బాగుంటుందంటూ అభిప్రాయాలు విని పించినా చాలామంది సోమవారం గుమ్మనంగా కనిపించారు.రాత్రి సమయంలో నిర్వహిస్తున్న రహస్య సమావేశాలు ఇస్తున్న హామీలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని గుసగుసలు వినిపిస్తు న్నాయి. మధ్యతరగతి, వ్యాపార వర్గాలు ఆపై స్థాయి కుటుంబాలకు చెందిన కొందరి నుంచి మద్దతు విషయంలో ఎటువంటి అభిప్రాయం వ్యక్తం కావడం లేదని పలువురు చర్చించు కుంటు న్నారు. ఈ నేపథ్యంలో తటస్థంగా ఉన్న ఓటర్ల వారి మద్దతు పొందడంపై రాజకీయపక్షాలు ప్రధానంగా దష్టి సారించాయి. ఏది ఏమైనప్పటికీ వరంగల్ తూర్పు నియోజకవ ర్గంలో గెలుపొం దుటకు వివిధ ప్రధాన పార్టీల అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. గెలుపు ఓటములు ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిందే.!

బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్‌ను అధిక మెజార్టీని ఇవ్వాలి

- పద్మశాలీ సంఘం జాతీయ నాయకుడు ఈగ మల్లేశం



నవతెలంగాణ-వర్ధన్నపేట

పద్మశాలీలంతా ముక్తకంఠంతో ఏకమై వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్‌కు ఓటు వేసి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పద్మశాలీ సంఘం జాతీయ నాయకుడు ఈగ మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో గల పద్మశాలీ కులస్తులు బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్‌కి ఓట్లు వేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఈగ మల్లేశం ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పద్మశాలీ కులంలో ఆకలి చావులు, పక్క రాష్ట్రాలకు వలసలు తగ్గాయని ఆత్మగౌరవంతో పనిచేసుకొని వారి వారి సొంత గ్రామాల్లో నివసిస్తున్నారన్నారు. పద్మశాలీల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కషి చేసిందన్నారు. వర్ధన్నపేట మండలం కేంద్రంలో గల పద్మశాలి కులస్తులందరూ ఏకగ్రీవ తీర్మానం చేసి ఆరూరి రమేష్‌కి ఓట్లు వేసి గెలిపించాలని తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, పార్టీ మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, పద్మశాలీ సంఘం అధ్యక్షులు మార్త సారంగపాణి, కొండ ఉపయోగం, పెద్దూరి రాజు, పెద్దూరి సంజీవరావు, ప్రభాకర్, సురేష్ సుమారు 370 కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

- బీఆర్ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేష్



నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ పాలనలోనే అభివద్ధి,సంక్షేమం జరిగిందని పర్వతగిరిలో బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రం లో సోమవారం ఎన్నికల ప్రచారం లో బాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీకార్యకర్తలు, మహిళలు డప్పు చప్పుళ్లతో కొలటాలాతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటువేయాలని కోరారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి కూడా ముఖ్యమంత్రి కావాలని, ప్రజల ఆశీర్వాదం కోరుతున్నట్లు తెలిపారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు మరింత లబ్ధి చేకూరేవిధంగా ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని, దాని వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి కూడా ముఖ్యమంత్రి కావాలని, ప్రజల ఆశీర్వాదం కోరుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోతో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ ఫలం అందుతుందని తెలిపారు. ఇక్కడి కాంగ్రెస్స్ పార్టీ అభ్యర్థి అవగాహన రాహిత్యంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, నియోజకవర్గంలో జరిగిన అభివద్ధి కనబడుతలేదా అని ప్రశ్నించారు. మేము చేసిన పనులు కాంగ్రెస్ వచ్చిన తరువాత చేస్తామని చెప్పడం వారికే చెల్లిందన్నారు.నియోజవర్గానికి అందుకే కాపాడుకునే బాధ్యత నాది అన్నారు. వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు చాలన్న రేవంత్‌రెడ్డిని, వారి అభ్యర్థులను తెలంగాణ నుంచి తరిమేందు కు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.అభివద్ధి చేసిన కారుగుర్తు కు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు,మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు,ఎంపిటిసి మాడుగుల రాజు,ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,మాజీ ఎంపీపీ రంగు రజిత స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల టూరిస్టులు కాంగ్రెస్ వాళ్లు

- ప్రతిపక్షాలు వేలెత్తి చూపని ఎమ్మెల్యేను నేనే
- పిలిస్తే పలికే పెద్దికే మద్దతివ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి
- నెక్కొండలో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది జోరు ప్రచారం



నవతెలంగాణ-నెక్కొండ

ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల టూరిస్టులాంటి కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని, రైతులకు ఎద్దు, ఎవుసం దూరం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నెక్కొండ పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని మడిపల్లి, వెంకట్‌తండా, నాగారం, చిన్నకొర్పోలు, గుండ్రపల్లి, కస్నాతండా, పెద్దకొర్పోలు, నెక్కొండతండా, నెక్కొండ గ్రామాల్లో జెడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ రమేష్, జెడ్పిటిసి సరోజన హరి కిషన్, మండల పార్టీ అధ్యక్షులు సూరయ్య, రమేష్‌యాదవ్, నేతలతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. నాగారం గ్రామంలోని శివాలయంలో జెడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నతో కలిసి పూజలు చేసి ప్రచారం చేపట్టారు. సర్పంచ్‌లు స్వాతిరమేష్, రవినాయక్, సుదర్శన్, వెంకట్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, మహబూబ్‌పాష, గంగమ్మ, ఎంపీటీసీలు కవితాగోపినాయక్‌తో కలిసి గ్రామాల్లో ప్రచారం చేపట్టి మాట్లాడారు. రాష్ట్రంలో నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి పక్షాలకు, కాంగ్రె స్ అభ్యర్థి సైతం నాపై వేలెత్తి చూప లేకుండా మచ్చ లేని ఏకైక ఎమ్మెల్యేగా ప్రజాపాలన అందించాలనని నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మార్పు కోసమని కాంగ్రెస్ రౌడీయిజంకు ఓటేస్తే రాష్ట్రంలో దుర్గారపు పాలన సాగుతుందని, ఓటర్లు పాలన, వ్యక్తిని గుర్తించి ఓటేయాలన్నారు. నెక్కొండ పట్టణంలోని అంబేద్కర్ కూడలి నుంచి బొడ్రాయి వరకు ప్రచారంలో భారీ సంఖ్యలో చేరుకున్న జనం పెద్దికి బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలుకగా ప్రజలనుద్దేశించి పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డికి ఎన్నికలొస్తేనే గ్రామాలు గుర్తోస్తాయని, ఎన్నికల టూరిస్టులా కానవస్తారన్నారు. 11 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేసి అభివృద్ధి ఏంటో నేడు కేసీఆర్ నేతృత్వంలో మీ ఎమ్మెల్యేగా పెద్ది చేసిన అభివృద్ధి మీ కళ్లెదుట ఉందన్నారు. తెలంగాణ వచ్చాక ఐదేళ్ల పదవిలో ఉన్న మాధవరెడ్డి గ్రామాల్లో తట్టెడు మట్టెత్తిపోయలేదన్నారు. ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టుబడితే పని అయ్యేదాక కేసీఆర్‌ను వదిలిపెట్టకుండా పనులెన్నో చేసిపెట్టానని, మీరు పిలిస్తే ఐదు నిమిషాల్లో పలికే మీ ఇంటి బిడ్డాగా నాకు మరోఅవకాశామివ్వాలన్నారు. నాగారం- నక్కల గుట్టతండా, పెద్దకొర్పోలు- చిన్నకొర్పోలు గ్రామాల నడుమ చెక్‌డ్యాంతోపాటు రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామన్నారు. అలాగే పెద్దకొర్పోలులో రైతులు సరుకుల నిల్వ చేసుకునేందుకు రూ.12కోట్లతో గోదాముల నిర్మాణం చేపట్టామన్నారు. మరోసారి ఆ ప్రాంత ప్రజలకు సేవా చేసుకుని మరింత అభివృద్ధిని పాటుపడేలా అవకాశమివ్వాలన్నారు. మహిళలకు ఉపాధి మార్గం చూపేందుకు కుట్టుమిషన్ల శిక్షణ నిపిచ్చి మిషన్‌లను అందించామన్నారు. గుండ్రపల్లిలో సర్పంచ్ బోంపెల్లి రాజేశ్వర్‌రావు గజమాలతో పెద్ది సత్కరించగా బాణం ఎక్కుపెట్టి ప్రచారం చేశారు. గంప గుత్తగా ఓట్లనీ కారుగుర్తుకే పడేలా బలపరిస్తే ఊళ్లకు అడిగిన పనిచేసే శక్తివంతుల్లా మమ్మల్నితయారు చేయాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో జెడ్పిటిసి సరోజన హరికిషన్, ఎంపీపీ రమేష్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము, కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, అబ్దుల్‌నభి, సోమయ్య, వాగ్యానాయక్, శివకుమార్, రాంచందర్, చెన్నకేశవరెడ్డి, రాజిరెడ్డి, వీరభద్రయ్య, బిక్షపతి, శ్రీనివాస్, వెంకన్న, రాజు, ఉపసర్పంచ్ వీరభద్రయ్య, గుంటుక సోమయ్య, బిక్షపతి, తాటిపెల్లి శివకుమార్, వెంకన్న, రాజు, భద్రయ్య, రమేష్, భాస్కర్‌రెడ్డి, సురేష్, వెంకటేష్, ఖలీల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మైనార్టీసెల్ అధ్యక్షులుగా షేక్ నజీర్

నవతెలంగాణ-ఖానాపురం



ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఖానాపురం గ్రామ మైనార్టీ అధ్యక్షులుగా షేక్ నజీర్ ని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నర్సయ్య తెలిపారు. అనంతరం నజీర్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి, గ్రామంలో బీఆర్ఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.